ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 09, జూన్ 2023 | 16 పేజీలు



## తెలంగాణలో పారిశ్రామిక ప్రగతి ఉత్సవం

మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



## ఖమ్మంలో ముగ్గురు మహిళల కిడ్నాప్?

ఖమ్మం, ప్రభాతవార్త

విజయవాడకు చెందిన ముగ్గురు మహిళలను ఖమ్మం నగరంలోని ఖానాపురానికి చెందిన ఓ రియల్టర్ నిర్భందించినట్లు సమాచారం. గొలుసుకట్టు వ్యాపారంలో భాగంగా ఆర్థిక పరమైన లావాదేవీలలో తేడాలు రావడంతో చర్చల పేరుతో పిలిపించి నిర్భందించినట్లు తెలుస్తోంది. సదరు మహిళలతో పాటు వచ్చిన ఓ అడ్వకేట్‌పై కూడా సదరు రియల్టర్ మనుషులు దాడికి పాల్పడినట్లు సమాచారం.

# కత్తులపై.. కవాతు

## పొంగులేటి డేంజర్ గేమ్



రాజకీయ భవితవ్యాన్ని నిర్ణయించుకునే క్రమంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కత్తులపై కవాతు చేస్తున్నారు. ప్రధాన పార్టీలతో సంప్రదింపుల పేరుతో ఊరంతా శత్రువులను మూటగట్టుకుంటున్నారు. ఇటు అధికార బీఆర్ఎస్‌లో అమితుమీకి సిద్ధమైన పొంగులేటి అటు బీజేపీలో చీలికకు కారణమయ్యారన్న అపవాదును మూటగట్టుకున్నారు. తనకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రివర్స్ కౌన్సిలింగ్ చేస్తున్నారని ఈటల రాజేందర్ వంటి సీనియర్ నేత వ్యాఖ్యానించడం ఆ పార్టీలో తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఈ పరిణామాలను బీజేపీ అధిష్టానం సీరియస్‌గా పరిగణించినట్లు తెలుస్తోంది. ఫలితంగా రాజకీయంగా తన లెక్కలు తప్పితే పొంగులేటి మరింత రిస్క్‌లో పడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

- ప్రధాన పార్టీలకు టార్గెట్‌గా మార్చిన నాన్చుడు ధోరణి
- ఇటు అధికార బీఆర్ఎస్‌లో అమితుమీ
- అటు కమలం పుట్టలో వేలుపెట్టి మరింత రిస్క్‌లోకి
- అంచనాలు తప్పితే పొంగులేటికి కష్టకాలమే

వివరాలు 2లో..

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఖమ్మం వేదికగా కీలక సమావేశం నిర్వహించబోతున్నారు. సమావేశానికి ముఖ్య అనుచరులందరినీ ఆహ్వానించారు. తన రాజకీయ

## ఉత్కంఠకు తెర

**అనుచరులతో నేడు పొంగులేటి సమావేశం**

**చేరబోయే పార్టీపై కీలక ప్రకటన చేసే అవకాశం**

భవితవ్యంపై ఈ సమావేశంలో పొంగులేటి కీలక ప్రకటన చేసే అవకాశం కనిపిస్తుంది. సమావేశం అనంతరం ఆయన హైదరాబాద్ వెళ్లనున్నారు.



# కత్తులపై కవాతు

(మొదటి పేజీ తరువాయి..)

బీఆర్ఎస్‌తో తెగదెంపులు చేసుకున్న నాటి నుంచి తన రాజకీయ భవితవ్యంపై క్యాడర్‌లో చర్చలు జరుపుతున్న పొంగులేటి నేడో రేపో కీలక ప్రకటన చేయబోతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఆది నుండి ఆయన అభిమానుల నుంచి వత్తిడి వస్తున్నా పొంగులేటి మాత్రం కొంతకాలం బీజేపీ వైపు మొగ్గుచూపినట్లు కనబడ్డారు. అయితే బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఒక్క ఎమ్మెల్యేను కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వబోమని ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. అయితే బీజేపీలో చేరితే ఆయన శపథం నెరవేరే అవకాశాలు ఏమాత్రం లేకపోవడంతో ఆయన కాంగ్రెస్ పార్టీకే జై కొడతారన్న భావన అందరిలోనూ వ్యక్తమైంది. ఈ నేపథ్యంలోనే కర్ణాటక ఎన్నికలలో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేయడంతో కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఆయన అనుచరుల నుండి మరింత ఒత్తిడి పెరిగింది. అయితే బీజేపీలో ఉండి బీఆర్ఎస్‌ను ధీటుగా ఎదుర్కోవడం ఖమ్మం జిల్లాలో అయ్యే పనికాదని తెలిసి కూడా బీజేపీలో చేరడమే తరువాయి అన్నంతగా ఊహాగానాలకు ఊతమిస్తూ వచ్చారు. బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పిన సమయంలోనే బీజేపీ, కాంగ్రెస్‌లతో ఏదో ఒక పార్టీని ఎంచుకొని ఉండి ఉంటే ప్రస్తుతం ఆయనపై ఇంత ఒత్తిడి ఉండేది కాదు. కానీ నాన్చుడు ధోరణితో బీజేపీ, కాంగ్రెస్‌లను ఊరించి ఉడికించిన ఆయన ఏదో ఒకపార్టీకి శత్రువుగా మారే పరిస్థితి తెచ్చుకున్నారు. ప్రధానంగా బీజేపీ తెలంగాణ నేతలలో చర్చలు జరపడం ఒక వంతుకాగా తనకే పొంగులేటి రివర్స్ కౌన్సిలింగ్ ఇస్తున్నారంటూ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించడం సంచలనం రేపింది. అదలా ఉండగా బీజేపీలోని అసంతృప్తి నేతల స్వరం పెరగడానికి కూడా పొంగులేటి ఎపిసోడ్ కారణమైందన్న అపవాదును ఆయన మూటగట్టుకున్నారు. బీజేపీలోని ముఖ్యనేతలతో పాటుగా మరికొందరితో కలిసి సొంత పార్టీ ఏర్పాటు చేయాలన్న ఆలోచన పొంగులేటి చేసినట్లు తెలుస్తుండడం కూడా బీజేపీకి మింగుడుపడని వ్యవహారమైంది. ఏదేమైనప్పటికీ బీజేపీ పుట్టలో వేలుపెట్టి ఆ పార్టీ దృష్టిలో పొంగులేటి కొంత వ్యతిరేకతను మూటగట్టుకున్నారనడంలో అతిశయోక్తి లేదు. ఒక వేళ పొంగులేటి బీజేపీలో చేరినా అధిష్టానం వద్ద ఇప్పటికే ఆయన పార్టీని చీల్చడానికి ప్రయత్నించిన వ్యక్తిగా ముద్రపడిపోవడంలో ఆ పార్టీతో దాదాపుగా సంబంధాలు తెగిపోయినట్లు చెప్పవచ్చు. ఈ నేపథ్యంలోనే బీజేపీ అధిష్టానం ఖమ్మంలో బహిరంగ సభ ఏర్పాటుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఓ వైపు ఇప్పటికే అధికార బీఆర్ఎస్‌తో అమితుమీ అన్నట్లుగా వ్యవహరిస్తున్న పొంగులేటి అటు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతోనూ వైరం పెంచుకోవడం కొంత ఇబ్బందిగానే మారనుంది. ఏ పార్టీలో చేరాలన్నది పొంగులేటి వ్యక్తిగత నిర్ణయమే అయినప్పటికీ సంప్రదింపుల పేరుతో ఆ పార్టీలో చిచ్చుకు కారణమయ్యిందన్న అపవాదును మాత్రం ఆయన మూటగట్టుకున్నారు.

# తెలంగాణలో పారిశ్రామిక ప్రగతి ఉత్సవం

**-దశాబ్ది ఉత్సవాల్లో పరిశ్రమల దినోత్సవం చేసుకోవడం సంతోషకరం**

**-తెలంగాణ వచ్చిన 9 ఏళ్లలో 23 వేలకు పైగా కొత్త పారిశ్రమలు, 17 లక్షల మందికి పైగా యువతకు ఉపాధి**

**-ఒకప్పుడు పరిశ్రమలకు విద్యుత్ ఇవ్వలేక పవర్ హాలిడే ప్రకటించిన సందర్భాన్ని గుర్తు చేసుకోవాలి**

**-నేడు పరిశ్రమలకు నిరంతరం విద్యుత్‌తో పాటు స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునేందుకు ప్రభుత్వం ప్రొత్సాహం**

**-రాష్ట్రంలో ఫాక్స్‌కాన్ స్థాపన వల్ల ఏకకాలంలో I లక్ష ఉద్యోగాలు**

**-దశాబ్ది ఉత్సవాల్లో ఐటీ హబ్‌లో జరిగిన తెలంగాణ పారిశ్రామికప్రగతి ఉత్సవాలలో మాట్లాడిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

ఖమ్మం, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పారిశ్రామిక ప్రగతి అద్భుతంగా కొనసాగుతుందని, దేశంలోనే తెలంగాణ ప్రత్యేక స్థానం కైవసం చేసుకుందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఐటీహబ్‌లో జరిగిన తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవానికి రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అతిధిగా హాజరయ్యారు. తొలుత వీడిఓస్ క్యాంపు కార్యాలయం నుండి ఐటీ హబ్ వరకు మోటార్ సైకిల్‌పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీ హబ్‌లో ఏర్పాటు చేసిన సభలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ ఒకప్పుడుతెలంగాణ పారిశ్రామలకు నీళ్లు, కరెంట్ లేక పరిశ్రమలు మానేసిన రోజుల నుండి నేడు అనేక రంగాల్లో సామాన్యులు సైతం పరిశ్రమలు నెలకొల్పి విజయవంతం అయ్యారని తెలిపారు. నూతనంగా పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్న వారికి నేడు 24 గంటలు పరిశ్రమ నడిపేవిధంగా అన్ని సౌకర్యాలు కల్పించింది తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. తెలంగాణ పరిశ్రమ స్థాపించాలి అంటే ఆఫీసుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా టీఎస్ ఐపాస్ ద్వారా 15 రోజుల్లో అన్ని అనుమతులు లభించే విధంగా పారిశ్రామిక విధానంను ముఖ్యమంత్రి కేసీఆర్ రూపొందిచారని అపేర్కొన్నారు. తెలంగాణ వచ్చినప్పటి నుంచి 9 ఏళ్లలో 23 వేలకు పైగా కొత్త పరిశ్రమలు, 17 లక్షల మందికి పైగా యువతకు ఉపాధఙ అవకాశాలు లభించాయని వివరించారు. ఒకప్పుడు వారంలో 4 రోజులు పరిశ్రమలు నడుపుకుని మిగతా రోజులు పవర్ హాలిడే ప్రకటించిన అంశాన్ని గుర్తు చేశారు. గ్రానైట్ పరిశ్రమను కడుపులో పెట్టుకొని కాపుడుకున్నది ఒక్క తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. మొన్ననే యుకే, యుఎస్ వెళ్లి అక్కడ ఉన్న అనేనక పరిశ్రమల సీఈఓలను, అధినేతలను కలిసి తెలంగాణ రాష్ట్రంలో ఉత్పన్నమవుతున్న పారిశ్రామిక వృద్ధి, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంను వివరించి వారిని ఆకర్షించారని, మరో 40 వేల నూతన ఉద్యోగ అవకాశాలు రానున్నయని పేర్కొన్నారు. ఫాక్స్‌కాన్ క్లయింట్‌లలో ఆపిల్, మైక్రో సాఫ్ట్, మరియు సోని వంటి ప్రపంచంలోని కొన్ని అతిపెద్ద టెక్నాలజీ కంపెనీలు ఉన్నాయని, ఆపిల్ యొక్క అతిపెద్ద సరఫరాదారు ఫాక్స్‌కాన్ అని రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమ రంగంలో పెద్ద విజయంగా అభివర్ణించారు. ఫాక్స్‌కాన్ మాన్యూఫాక్చరింగ్ ప్లాంట్ ద్వారా 1 లక్ష ఉద్యోగాలు సృష్టించడంతో పాటు,బలమైన ఎలక్ట్రానిక్స్ మ్యాన్యుఫాక్చరింగ్ హబ్‌గా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు, పెట్టుబడులకు రోజు రోజుకు క్రేజ్ పెరుగుతుందని, రాష్ట్రం ఏర్పాటు నుంచి ఇంతింతై పెరుగుతూ ఇప్పటి వరకు 2.6లక్షల కోట్ల పెట్టుబడులు వెల్లువెత్తినట్లు రికార్డులు చెబుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణకు ఏ దేశంలో, ఏరాష్ట్రంలో లేని పారిశ్రామిక విధానం తీరును మరోసారి జాతీయ స్థాయిలో ఎలుగెత్తి చాటిందన్నారు. ప్రగతి పథంలో వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు, ఐటీ రంగం అద్భుతంగా పురోగమిస్తుందని, ఈ ఏడాది 17.53 లక్షల ఉద్యోగాల కల్పన జరిగినట్లు చెప్పారు. పెట్టుబడులకు కేరాఫ్‌గా మారిన తెలంగాణలో 2021-22లో రూ. 76,568 కోట్ల పెట్టుబడులు వచ్చి 3.71 లక్షలుగా ఉన్న ఐటీ ఉద్యోగుల సంఖ్య 7 లక్షలకు చేరుకుందని, 2014-15లో రాష్ట్ర ఐటీ ఎగుమతుల విలువ రూ. 66,276 కోట్లుగా ఉండగా, 2021-22నాటికి రూ. 1,4,5522 కోట్లకు చేరుకుందన్నారు. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సారథ్యంలో రోజుకో రికార్డును సొంతం చేసుకుంటున్నది, పెట్టుబడుల సాధన, పరిశ్రమల వ్యవస్థాపన, ఉపాధి కల్పనలో జెట్ వేగంతో దూసుకుపోతోందని స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని ఏక గవాక్ష అనుమతులతో సరికొత్త రికార్డులను సొంతం చేసుకోంటోంది. అనంతరం ఉత్తమ పారిశ్రామిక వేత్తలకు ప్రశంస పత్రాలు, మెమోంటోలు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, సుడా చైర్మన్ విజయబాబు, ఎమ్మెల్యే రాములు నాయక్, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, పరిశ్రమల శాఖ జిఎం అజయ్‌కుమార్, వివిధ కంపెనీల సీఈఓలు, అధికారులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

జూలూరుపాడు, జూన్ 8 - ప్రభాతవార్త:

మండలంలోని గుండెపుడి గ్రామంలో గురువారం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటిం చారు. పలు శుభకార్యాల్లో బానోత్ విజయబాయితో కలిసి ఆయన పాల్గొన్నారు. జవ్వాది శ్రీను, అరుణల కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. ఎండపల్లి చిట్టిబాబు మేనల్లుడు వినయ్ వివాహ వేడుకలో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్ రావు, ధరావత్ రాంబాబు, నర్విినేని పుల్లారావు, దుద్దుకూరి నరసింహారావు, సాయిలి కృష్ణయ్య, నాగరాజు పాల్గొన్నారు.



# లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన ఏన్కూర్ తహశీల్దార్ ఖాశీం



ఏన్కూర్, ప్రభాతవార్త

రైతు నుంచి లంచం తీసుకుంటూ ఏన్కూర్ తహశీల్దార్ ఖాశీం ఏసీబీ అధికారులకు పట్టుబడిన ఘటన గురువారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఓ రైతు వద్ద నుంచి పొలం మార్చే విషయంలో తహశీల్దార్ ఖాశీం రూ.మూడు వేలు లంచం డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఏసీబీ అధికారులు రైతు నుంచి తహశీల్దార్ లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# నిత్యావసర సరుకులు పంపిణీ చేయు టెండర్‌లు ఏజెన్సీ దారులకు అప్పగింత

**-డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, ఏపీవో డేవిడ్‌రాజ్**

భద్రాచలం ప్రభాతవార్త:



2023-24 విద్యా సంవత్సరంకు గాను గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలకు గుడ్లు, పాలు, కూరగాయలు, అరటి పండ్లు, స్కిన్లెస్ చికెన్, సరఫరా చేయుటకు టెండర్లలో తక్కువ కోడ్ చేసిన ఏజెన్సీ దారులకు అప్పగించడం జరిగిందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్, ఇన్చార్జి ఆర్సీఓ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్‌రాజ్ అన్నారు. గురవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ఏజెన్సీ దారులు ఆశ్రమపాఠశాలలు, వసతి గృహాలకు వివిధ రకాల వస్తువులు సరఫరా చేయుటకు నిర్వహించిన టెండర్ ప్రక్రియలో కమిటీ సభ్యుల సమక్షంలో టెండర్లు ఓపెన్ చేసి తక్కువగా కోడ్ చేసిన ఏజెన్సీ దారులకు అప్పగించడం జరిగిందని, వచ్చే సంవత్సరం ఏప్రిల్ వరకు ఆశ్రమ పాఠశాలలకు, వసతి గృహాలకు కూరగాయలు, పాలు, గుడ్లు, అరటి పండ్లు, చికెన్ సరఫరా చేస్తారని అన్నారు. కూరగాయలు సరఫరా చేయడానికి 15 మంది, గుడ్లు సరఫర చేయడానికి 12 మంది, అరటి పండ్లు సరఫరా చేయడానికకి 14 మంది, చికెన్ సరఫరా చేయడానికి 12 మంది, పాలు సరఫరా చేయడానికి పదిమంది టెండర్లు దాఖలు చేశారని, వీరిలో ఎవరైతే తక్కువగా కోడ్ చేశారో వారికి ఈ యొక్క సరఫరా బాధ్యతను అప్పగించడం జరిగిందని, పాఠశాలలకు, వసతి గృహాలకు సరఫరా చేసే వస్తువులను నాణ్యతతో కూడినది, తాజాగా ఉన్న వాటిని సరఫరా చేయాలని, ఆశ్రమ పాఠశాలల నుండి, వసతి గృహాల నుండి గాని ఏమన్నా ఫిర్యాదులు వస్తేఆ టెండర్ దారులను తొలగించి, శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ రమణయ్య, ఏటీడీఓ నరసింహారావు, దమ్మపేట ఏటీడీఓ చంద్రమోహన్, జిసిసి మేనేజర్ వీరభద్ర స్వామి, పర్యవేక్షకురాలు ప్రమీలభాయ్, రంగయ్య, నారాయణ, పాండు, ఈశ్వర్ పాల్గొన్నారు.

# కర్ కమ్‌ను ప్రారంభించిన డీఐజీ సునీత కుమార్ రాయ్



చర్ల, ప్రభాతవార్త :

151 బెటాలియన్ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌లోని కార్ప్స్ ప్రధాన కార్యాలయంలో గురువారం సునీత్‌కుమార్‌రాయ్, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(ఆపరేషన్స్) రేంజ్ కొంటా, ప్రద్యుమన్ కుమార్, కమాండెంట్, డిప్యూటీ 151 బెటాలియన్, సంజీవకుమార్, కమాండెంట్ కలివేరు క్యాంపు కాంప్లెక్స్‌లో 81 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ కొత్తగా నిర్మించిన ఆర్‌సీసీ రోడ్ అండ్ హెర్బల్ గార్డెన్‌ను రేంజ్ కొంట డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(ఆపరేషన్స్) కర్ కమ్‌లను సునీత కుమార్ రాయ్ ప్రారంభించారు. అలాగే వాహిని క్యాంపు ఆవరణలో పర్యావరణం కోసం ఏర్పాటు చేసిన చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించారు. నక్సల్స్ కార్యకలాపాల నిరోధానికి 151 బెటాలియన్‌కు చెందిన ర్యాపిడ్ యాక్షన్ టీమ్ చేత జవాన్లు చెట్లను నాటడం, వివిధ రకాల డెమోలను ప్రదర్శించారు. కార్ప్స్ సెకండ్ కమాండింగ్ ఆఫీసర్ అయోధ్య సింగ్, డిప్యూటీ కమాండెంట్ ప్రదీప్ సింగ్ షెకావత్, డిప్యూటీ కమాండెంట్ రంజన్ ప్రకాష్, డాక్టర్ అరుణ్‌కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహలత, మెడికల్ ఆఫీసర్, సబార్డినేట్ ఆఫీసర్లు, బెటాలియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో ఘనంగా ఊరూరా చెరువుల పండుగ



తల్లాడ, జూన్ 08, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఊరూరా చెరువుల పండగ కార్యక్రమం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సొసైటీ కార్యాలయం నుండి ఎదుళ్ళ చెరువు వరకు మహిళలు కోలాట నృత్యాలతో ప్రదర్శనగా తరలివెళ్ళారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మహిళలతో కోలాటం ఆడారు. అనంతరం చెరువు కట్ట వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపిలు నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. బస్వాపురం సర్పంచ్ సూరంపల్లి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మలతో చెరువు కట్ట వద్దకు తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీలత, ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, ఎస్సై బి. సురేష్, సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, ఈఓ వై. సువర్ణ ఉమ, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి , రాయల శేషగిరిరావు, భద్రరాజు పాల్గొన్నారు. అంజనాపురంలో సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్, ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా జరిగింది.





# గొంతుకోసుకుని యువకుని ఆత్మహత్య

## -వంగవీడులో విషాదం



మధిర,జూన్08(ప్రభాతవార్త

మానసికంగా ఇబ్బందులు పడుతూ మద్యానికి బానిసగా మారిన అవివాహిత వ్యక్తి గొంతుకోసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం ఉదయం మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. యరమల రాజశేఖర్‌రెడ్డి(31) పోస్టల్‌శాఖలో పనిచేసి ఉద్యోగబాధ్యతల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో విధుల నుండి కొంతకాలం క్రితం తొలగించబడ్డాడు, ఏడాదిన్నకాలంగా మధిర పట్టణానికి చెందిన వారితో కలిసి నందిగామలో హోటల్‌ను నిర్వహించుకుంటున్నాడు. ఇతనికున్న సమస్యలు, ఇతర అంశాల ప్రభావంతో మద్యానికి బానిసగా మారి అప్పులు చేసాడు. కొడుకు చేసిన అప్పులను తల్లితండ్రులు తీర్చినప్పటికీ ఇతను తన ప్రవర్తనను మార్చుకోలేదు. రెండురోజుల క్రితం వంగవీడులోని ఇంటికి వచ్చిన మృతుడు తల్లితండ్రులతో తమ పరిస్థితిని వెల్లడించి కన్నీటిపర్యంతమయ్యాడు. బుధవారం రాత్రి తల్లితండ్రులతో కలిసి భోజనం చేసి ఆరుబయటే నిద్రకు ఉపక్రమించారు. తెల్లవారుజామున తల్లితండ్రులు లేచి ఇంటిపనులు చేసుకుంటుండగా, ఇంట్లోకి వెళ్ళి నిద్రించిన మృతుడు, బ్లేడుతో తనగొంతుకోసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. తమ పనుల్లో ఉన్న తల్లి ఇంట్లోకి రావడంతో కొడుకు రక్తపుమడుగులో పడిఉండడాన్ని గుర్తించి హుటాహుటీన ఆసుపత్రికి తరలించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అప్పటికే రాజశేఖర్‌రెడ్డి మృతిచెందాడని గ్రామీణవైద్యుడు పరిక్షించి వెల్లడించాడు. ఇతని మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మధిర రూరల్ ఎస్ఐ కె.శ్రీధర్ సంఘటనాస్థలానికి వెళ్ళి పంచనామా నిర్వహించి, శవపంచనామా నిమిత్తం మధిర ప్రభుత్వ సిహెచ్‌సికి తరలించారు. కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మిషన్ కాకతీయ ద్వారా చెరువులకు జలకళ



ఖమ్మం (రూరల్), జూన్ 8, ప్రభాతవార్త :



దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చెరువు పండగను ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాలలో నిర్వహించారు. దానిలో భాగంగా మద్దులపల్లి నిర్వహించిన చెరువు పండుగలో ఎంపీపీ ఉమా వేణుగోపాల్, జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, మద్దులపల్లి గ్రామ సర్పంచన కర్లపూడి సుభద్ర, ఉప సర్పంచ్ నల్లపునేని రమణయ్య, గ్రామ ప్రజలతో కలిసి ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలతో మహిళలతో ఏర్పాటు చేసిన బతుకమ్మలతో గ్రామంలో కలియ తిరుగుతూ కోలాటగాలతో నృత్యం చేస్తూ చెరువు వద్దకు చేరుకున్నారు. అనంతరం ఎంపీపీ ఉమా వేణుగోపాల్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మిషన్ కాకతీయ, పథకాలతో రాష్ట్రం చెరువులు జలకళను సత్కరించుకున్నాయన్నారు. తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే మార్గదర్శకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెరువు పండుగ

ముదిగొండ, జూన్ 8, ప్రభాతవార్త :

మండలంలోని 16గ్రామ పంచాయితీ పరిధిలోని పరిధిలోని చెరువుల పండగ గురువారం ఘనంగా నిర్వహించారు. బాణాపురం గ్రామంలో మత్స్యశాక సొసైటీ అధ్యక్షులు చింతకాయల రామారావు మాట్లాడుతూ.... ఈ జిల్లాలో మొత్తం 1504 చెరువులుండగా మిషన్ కాకతీయ పథకం ద్వారా 878 చెరువులకు మరమ్మత్తులు చేశారు. అంతే కాకుండా మత్స్యకారులకి ఉచిత చాప పిల్లల పంపిణీ వల్ల జీవనోపాధి కల్పించడమే గాక భూగర్భ జలాలు పెరిగి రైతులు అందరికి దోహదపడుతుందన్నారు.

**- సర్పంచ్ లక్ష్మా రమా మాట్లాడుతూ....**తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చెరువు పండుగ కార్యక్రమాన్ని బానాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలనుసారం ఈ కార్యక్రమం గ్రామ ప్రజల సమక్షంలో చేయడం జరిగిందని, ఇలా చేయడం చాలా సంతోషంగా ఉందాలన్నారు.

**- ఎంపీటీసీ వచ్చ రమాదేవి మాట్లాడుతూ....** గురువారం చెరువుల పండగ ఘనంగా ఏర్పాట్లు నిర్వహించారని గ్రామాలలోని అన్ని శాఖలు ఈ ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. మత్స్యకారులు వలలు వారి జీవనోపాధి వాటిని తీసుకొని ఊరేగింపుగా చెరువులు వద్దకు వచ్చారు. పాటలు వీడియోలు ప్లే చేస్తూ మంచి డీజే సౌండ్‌తో బోనాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ తాళ్ళకుంట వద్దకు వచ్చారు. చెరువులు నాడు నేడు ఏలా ఉన్నాయని, ఇప్పుడు ఏలా ఉన్నాయని ఎంపీటీసీ రమాదేవి అన్నారు. ఆయకట్టు తదితర వివరాలతో ఫ్లెక్సీలు కరపత్రాలు చెరువులకు సంబంధించిన వివరాలు ముఖ్య ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీటీసీ రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మత్స్యశాఖ కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## వడదెబ్బకు గుర్తు తెలియని వ్యక్తి మృతి

కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 8



సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి సీతానగరం గ్రామాల మధ్య నడుమూరు వద్ద గురువారం గుర్తు తెలియని వ్యక్తి వడదెబ్బకు గురై మృతి చెందాడు. ఆ మార్గంలో వెళుతున్న పలువురు చూసి ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తి కాదని, తీవ్ర ఎండవేడిమి ప్రభావంతో చెట్టుకిందనే సొమ్మసిల్లి మృతి చెందినట్లు చెప్తున్నారు మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది.

## నేడు దమ్మపేటలో సంక్షేమ పథకాల సంబురాలు

దమ్మపేట, జూన్ 8 :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు మండల కేంద్రం దమ్మపేటలో "తెలంగాణ సంక్షేమ పథకాల సంబురాలు" నిర్వహించనున్నారు. స్థానిక మార్కెట్ యార్డు ప్రాంగణంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు హాజరు కానున్నట్లు తెలిపారు. కావున ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పార్టీ మండల, గ్రామ ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రైతుబంధు సమితి సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు, గ్రామ శాఖలు, పార్టీ శ్రేణులందరూ మీ గ్రామాలలోని ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారులందరికి తెలియజేసి హాజరు కావాలన్నారు. కార్యక్రమం అనంతరం భోజనాలు ఉన్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ గురువారం ఒ ప్రకటనలో పేర్కొంది.

## వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతి







తల్లాడ, జూన్ 08, ప్రభాతవార్త

తల్లాడ మండలంలో గురువారం జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందగా ఓ ఎఎన్ఎంకు తీవ్ర గాయాలయ్యాయి. మిట్టపల్లి ఎఎన్ఎం పద్మ రామానుజవరంకు చెందిన నిమ్మకాయల నాగశ్రీను ద్విచక్ర వాహనంపై వస్తుండగా జీపు ఢీకొనగా ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఇద్దరిని తరలిస్తుండగా నాగ శ్రీను మార్గమధ్యంలో మృతిచెందగా, కల్లూరు మండలం కిష్టయ్య బంజర్ నుండి ట్రాక్టర్‌పై వైరా శాంతి నగర్‌కు చెందిన ముత్యాలరావు ట్రాక్టర్ బోల్తాపడటంతో సంఘటనా స్థలంలోనే మృతిచెందాడు. అలాగే కొడవటిమెట్ట గ్రామానికి చెందిన వ్యక్తి చెరువులో పడి మృతిచెందాడు. ఈ మేరకు ఎస్సై పి. సురేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.










## చిన్న అరుణాచలంలో ఘనంగా విగ్రహాల ప్రతిష్ట

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న చిన్న అరుణాచల క్షేత్రంలో 45 విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం గురువారం అత్యంత వైభవోపేతంగా జరిగింది. గత రెండు రోజులుగా చిన్న అరుణాచల క్షేత్రంలో విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలను పురస్కరించుకుని అష్టదిక్పాలక లింగ, సప్తమాతృకలు, గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి పరివార దేవత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా గణపతి పూజ, పుణ్యాహవచనం, సమస్త దేవతల ఆవాహణ, సర్వతో భద్ర మండల పూజ, హోమం, పంచామృత అధివాసం, జలాధివాసం, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 7.42 నిమిషాలకు 45 విగ్రహాల యంత్ర ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వేదపండితులు మంత్రోచ్చరణాల నడుమ ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శ్రీముత్యాలమ్మ దేవాలయంలో శ్రీలక్ష్మీగణపతి విగ్రహ ప్రతిష్ట

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయంలో గురువారం శ్రీలక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ట, శివకళ్యాణం, అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీ నుండి ప్రత్యేక కార్యక్రమాలు, పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వేదపండితుడు బైరవబోట్ల వీరవెంకటరత్నం, బాధంపూడి చిరంజీవి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం గణపతి పూజ, గణ్యంతపూజలు, మార్జనలు, పునఃపూజలు, రత్నాన్యాసం, గర్తన్యాసం, ఉదయం 7.42 గంటలకు యంత్ర విగ్రహ ప్రతిష్ట, ప్రాణప్రతిష్ట, కళాణ్యాసం, గోదృష్టి, కుంభదృష్టి, దివ్యదర్శనం, మహాపూర్ణాహుతి, ఆచార్యపూజ, యాగ భస్మధారణం, అగ్నిఉద్యాసనం, ధ్వజవరోహనం, దీక్షా విమోకం, మహాదాశీర్వచనం, శాంతిపఠనం, తీర్ధప్రసాదాలు, తదితర కార్యక్రమాలను శాస్త్రయుక్తంగా నిర్వహించారు. అనంతరం శివపార్వతుల శాంతి కళ్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చుక్కా గణేష్‌రెడ్డి, పలువురు దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



### ఉమ్మడి ఖమ్మం జిల్లా గురుకులాలకు సరఫరా చేయూ

# నిత్యావసరాల టెండర్ల ప్రక్రియ పూర్తి

**-డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఏపీవో డేవిడ్‌రాజ్**

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల నందు గల 27 గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాలు, ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయాలకు గుడ్లు, కూరగాయలు, అరటి పండ్లు, స్కిన్లెస్ చికెన్, క్యాటరింగ్ సర్వీస్, మ్యాన్ పవర్ సరఫరా చేయుటకు టెండర్లలో తక్కువ కోడ్ చేసిన ఏజెన్సి దారులకు అప్పగించడం జరిగిందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్, ఇన్చార్జి ఆర్సీఓ గురుకులం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్‌రాజ్ అన్నారు. గురవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ఏజెన్సీ దారులు గురుకుల విద్యాలయాలు, గురుకుల ఏకలవ్య మోడల్ విద్యాలయాలకు వివిధ రకాల వస్తువులు సరఫరా చేయుటకు నిర్వహించిన టెండర్ ప్రక్రియలో కమిటీ సభ్యుల



సమక్షంలో టెండర్లు ఓపెన్ చేసి తక్కువగా కోడ్ చేసిన ఏజెన్సీ దారులకు అప్పగించడం జరిగిందని, వచ్చే సంవత్సరం ఏప్రిల్ వరకు ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయాలకు కూరగాయలు, గుడ్లు, పండ్లు, స్కిన్లెస్ చికెన్ సరఫరా చేయడంతో పాటు క్యాటరింగ్ సేవలు, స్విపింగ్ అండ్ శానిటేషన్ పనులు చేయడంతోపాటు పాఠశాలలను శుభ్రపరచడం శానిటేషన్ పరంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. కూరగాయలు సరఫరా చేయడానికి 13 మంది, గుడ్లు సరఫర చేయడానికి 15 మంది, అరటి పండ్లు సరఫరా చేయడానికి 12 మంది, చికెన్ సరఫరా చేయడానికి 16 మంది, క్యాటరింగ్ సేవలు చేయడానికి 25మంది, స్విపింగ్ అండ్ శానిటేషన్ పనులు చేయడానికి 28 మంది టెండర్లు దాఖలు చేశారని, వీరిలో ఎవరైతే తక్కువగా కోడ్ చేసిన వారికి ఈ యొక్క బాధ్యతలను అప్పగించడం జరిగిందని, వస్తువులు సకాలంలో సరఫరా చేయకుండా ఉండడం గాని, విద్యాలయాలులో క్యాటరింగ్ సేవలలో గాని, శానిటేషన్ పరంగా గాని, శుభ్రపరచుటలో గాని ఏమైనా ఫిర్యాదులు వస్తే వారిని తొలగించి శాఖ పరమైన చరేవ్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ రమణయ్య, కృష్ణసాగర్, ప్రిన్సిపాల్ హరిసింగ్, గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ దేవదాస్, యుఆర్‌జెసి ప్రిన్సి పాల్ పద్మావతి కుమారి, పర్యవేక్షకుడు కృష్ణార్జున, జీసిసి మేనేజర్ వీరభద్ర స్వామి, గురుకులం సిబ్బంది వరలక్ష్మి, నాగరాజు, త్రివేణి కుమార్, పాయం శ్రీనివాస్, చంటి పాల్గొన్నారు.

## మారాయిగూడెంలో ఆర్ఎంపీ క్లీనిక్ సీజ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని మారాయిగూడెం గ్రామంలో సాయిబాబా ఆర్ఎంపీ క్లీనిక్‌ను వైద్యఆరోగ్యశాఖ అధికారులు గురువారం సీజ్ చేశారు. డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డా.రాజ్‌కుమార్ దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి మారాయిగూడెం గ్రామంలో వైద్యశిభిరాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించి యాంటి లార్వా సర్వేను నిర్వహించారు. ఈ సర్వేలో ఇద్దరు జ్వర పీడితులను గుర్తించారు. మారాయిగూడెం గ్రామంలో పరిమితికి మించి వైద్యం చేస్తున్న సాయిబాబా అనే ఆర్ఎంపీ వైద్యుడు నిర్వహిస్తున్న క్లినిక్‌ను పరిశీలించి పరిమితికి మించి వైద్యం చేస్తున్నాడని నిర్ధారణ అవ్వడంతో క్లీనిక్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ .. తెలంగాణ డయాగ్నస్టిక్ ద్వారా రక్తపూతలు సేకరించి పరీక్షలు నిర్వహించి ప్రైవేటు ల్యాబ్‌లో పరీక్షలు చేసి డెంగ్యూ కేసులుగా నమోదైన వాటిని పరిగణలోకి తీసుకోవద్దని తెలంగాణ డయాగ్నస్టిక్ ద్వారా నమూన అయిన కేసులను మాత్రమే డెంగ్యూ కేసులుగా పరిగణలోకి తీసుకోవాలని ప్రైవేటు డయాగ్నస్టిక్ ల్యాబ్‌లలో వచ్చిన డెంగ్యూ కేసులను నమ్మవద్దని, ప్రజలు ఆందోళన చెందనవసరం లేదని వారు తెలిపారు. దుమ్ముగూడెం ప్రాథమిక కేంద్రంలో తెలంగాణ డయాగ్నస్టిక్ ల్యాబ్ ద్వారా రక్తనమూనాలు సేకరించి 57 రకాల రక్త పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సాగర్, నర్సింహారావు, టీ.లక్ష్మీ, పలువురు ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.



## ఘనంగా ఊరూరా చెరువుల పండుగ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

ఊరూరా చెరువుల పండుగలో భాగంగా మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీల పరిధిలో ఉన్న చెరువుల వద్ద గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాగినేని ప్రోలు, రెడ్డిపాలెం గ్రామంలో పంచాయతీ కార్యాలయం నుండి జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, స్థానిక సర్పంచ్ భూక్య శ్రావణి, తహసిల్దార్ భగవాన్‌రెడ్డి, ఎంపీడీఓ వివేక్‌రామ్, ఎంపీఓ సునీల్ శర్మ, పంచాయతీ రాజ్ ఏఈ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ ఎడమకంటి ఝాన్సీ లక్ష్మి, వార్డు సభ్యులు మేడమ్ శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాలయ్య, ఐకేపీ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, గ్రామపెద్దలు బోనాలతో ర్యాలీగా వెళ్లి గ్రామ బొడ్రాయికి పూజలు నిర్వహించి అనంతరం ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించుకుని పూజలు చేశారు. అనంతరం సభ ఏర్పాటు చేశారు. అనంతరం చెరువుగట్టుపై సామూహిక భోజనాలు చేశారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని స్థానిక కొల్లు చెరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ సిరిపురపు చొప్పున మండల అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. సారపాక కోయగూడెం, తాళ్లగుమ్మూరు, ముసలిమడుగు, లక్ష్మీపురం, లకిరిపేట, టేకుల చెరువు, మొరంపల్లి బంజర, ఉప్పుసాక, సోంపల్లి తదితర గ్రామాల పరిధిలలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, చెరువు గట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి చెరువుల పండుగలో పాల్గొన్నారు.

## 11న జరగబోయే సీపీఐ ప్రజా గర్జన బహిరంగ సభను జయప్రదం చేయండి

**-సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి ఆకోజు సునిల్‌కుమార్**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



భద్రాచల పట్టణంలో సిపిఐ పట్టణ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంపై, సింగరేణి, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, పోడు సాగుదారులందరికీ పట్టాలు, లౌకిక వ్యవస్థల పరిరక్షణకై, జరుగుతున్న సిపిఐ ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. భద్రాచలం టెంపుల్ సిటీ అభివృద్ధికి రూ.వెయ్యికోట్ల ఆర్థిక ప్యాకేజీ మంజూరు చేయాలి, పట్టణానికి అనుకొని ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణ కలపాలని లక్ష గొంతుకల రణన్నినాధం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో వినిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎస్వీఎస్ నాయుడు, మారెడ్డి శివాజీ, శివప్రసాద్, నరసింహులు, ఏఐటీయుసీ పట్టణ కార్యదర్శి బల్లా సాయికుమార్, మహిళా సంఘం డివిజన్ నాయకురాలు ముప్పా రామలక్ష్మి, ఏఐఎస్ఎఫ్ డివిజన్ నాయకులు మారెడ్డి గణేష్, నాగరాజు, తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు

## -అప్పులతో అగ్రస్థానం-హామీల అమలు అథఃస్థానం-బిఆర్ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్‌నాయకుల విమర్శ

మధిర,జూన్8(ప్రభాతవార్త

తొమ్మిదేళ్ళ కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపర్చడంలో విఫలమైన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి మోసం చేసే మరో కార్యక్రమానికి దశాబ్ది ఉత్సవాలపేర ప్రజాధనానిన దుర్వినియోగం చేస్తున్నదని కాంగ్రెస్‌పార్టీ నాయకులు విమర్శించారు. గురువారం మధిర నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండలకమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చినహామీలు అమలులో వైఫల్యం చెందిందన్నారు. దళితులకు మూడెకరాలభూమి, రైతురుణమాఫీ, డబుల్‌బెడ్‌రూంఇండ్లు, నిరుద్యోగులకు భృతి ఇప్పటికీ అమలుచేయలేదన్నారు. 15వేల కోట్ల



మిగులుబడ్జెట్‌తో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రాన్ని రూ.5లక్షలకు పైగా అప్పులతో అగ్రబాగాన నిలిపారన్నారు. ధరణి ద్వారా లక్షల ఎకరాలను సాగుచేసుకుంటున్న రైతులకు అన్యాయం జరిగిందని, నేటివరకు ఈసమస్యను పరిష్కరించకపోగా, అక్రమార్కులకు అందలమెక్కేలా ధరణి పనితీరుందన్నారు. ఎన్నికలప్పుడు హామీలు ఇవ్వడం వాటిని మరచిపోవడం ఈప్రభుత్వానికి సిఎం కెసిఆర్‌కు అలవాటుగా మారిందన్నారు. తెలంగాణ వచ్చి తొమ్మిదేళ్ళు పూర్తయితే పదేళ్ళు నిండినట్లు దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తుండడం బిఆర్ఎస్ ప్రభుత్వ లోపాలను కప్పిపుచ్చుకునేందుకేనని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనను అందించడంతో పాటు ఇప్పటికే ఇచ్చిన రైతు, నిరుద్యోగ, డిక్లరేషన్లతో పాటు ప్రజారంజకమైన పాలనను అందిస్తామన్నారు. ఈసమావేశంలో నాయకులు మిర్యాలరమణ, తూమాటినవీన్, దారాబాలరాజు, బిట్రఉద్దండయ్య, అద్దంకిరవి, పారుపల్లివిజయ్, కర్నాటిరామారావు, జహంగీర్, చంటి, చక్రి, మాగంప్రసాద్, ఆదిమూలంశ్రీను, మోదుగుబాబు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్‌కాకతీయతో చెరువులకు మహార్ధశ



మధిర,జూన్8(ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత చెరువులను ఆధునికీకరణ చేపట్టడం ద్వారా భూగర్భజలాలు అభివృద్ధిచెంది వేసవిలోనూ నిండుకుండలా చెరువులు కళకళలాడుతున్నాయని బిఆర్ఎస్ జిల్లాఅధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతామధు, జిల్లాపరిషత్ చైర్మన్ లింగాలకమల్‌రాజ్ పేర్కొన్నారు. గురువారం రాష్ట్రఅవతరణ దశాబ్ధిప్రారంభ ఉత్సవాలలో బాగంగా చెరువుల పండుగ కార్యక్రమాన్ని మధిర పట్టణంలోని పెద్దచెరువు వద్ద నిర్వహించారు. అంతకుముందు మహిళలు పెద్దఎత్తున బతుకమ్మలతో పట్టణంలోని ఆర్‌వి కాంప్లెక్స్ నుండి చెరువువరకు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్‌నాయకులు, కార్యకర్తలు ఊరేగింపుగా తరలివచ్చారు. చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేసి కట్టమైసమ్మతల్లికి పూజలు



నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ మిషన్‌కాకతీయతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 46వేలకు పైగా చెరువును అభివృద్ధిచేయడం జరిగిందన్నారు. ఎండాకాలం వచ్చిందంటే బీడుగా మారే చెరువులు 9ఏళ్ళుగా మండేవేసవిలో కూడా నిండుకుండగా ఉంటున్నాయని, తద్వారా భూగర్భజలాలు అభివృద్ధిచెంది ఆయకట్టుభూములకు సాగునీటితో పాటు తాగునీటికి ఎద్దడిలేకుండా పోయిందన్నారు. ఉద్యమనాయకునిగా కెసిఆర్ ఆకాంక్షలకు అనుగునంగా తెలంగాణ కోటిరతనాలవీణ అన్న నినాదాన్ని ఆచరణసాధ్యం చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కె దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ మొండితోకలత, వైస్‌చైర్‌పర్సన్ శీలంవిద్యాలత వెంకటరెడ్డి, సీనియర్ నాయకుడు బొమ్మెర రామ్మూర్తి, ఐబిఎఇ వినీషారెడ్డి, ఆత్మచైర్మన్ గుర్రం రామారావు, సిపిఎం నాయకుడు, కౌన్సిలర్ కట్టాగాంధి, మున్సిపల్‌కౌన్సిలర్‌లు, బిఆర్ఎస్‌పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మత్స సహకారసంఘం సభ్యులు, అంగన్‌వాడీ, మెప్మాసభ్యులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా : బాలుడు మృతి

కామేపల్లి, జూన్ 8 ప్రభాతవార్త:

ప్రయాణిస్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా కొట్టడంతో 17ఏళ్ల బాలుడు మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి. సింగరేణి మండలం కొత్తూరు తండాకు చెందిన బాలుడు బానోత్ ప్రశాంత్ బర్లగూడెంలోని మేనమామ ఇంటికి వచ్చి ఆటోలో తిరిగి ఇంటికి బయలుదేరి వెలుతుండగా బండిపాడు స్టేజి వద్ద ఆటో బోల్తా కొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ప్రశాంత్ తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి ప్రశాంత్ చెందాడు. ఈ సంఘటనలో మరో నలుగుకు వ్యక్తులు బానోత్ సుజాత, బానోత్ అచ్చమ్మ, జర్పల శౌరి, ఆంగోత్ శ్రీను గాయాలయ్యాయి. ఈ సంఘటన వివరాలను

పేర్కొంటూ మృతుని తండ్రి బానోత్ హతిరాం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా



మృతదేహానికి పోస్టుమార్టమ్ నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు.

## ఎస్‌బిఐ మేనేజర్ శివకుమార్‌కు ఘన సన్మానం

కామేపల్లి, జూన్ 8 ప్రభాతవార్త :



కామేపల్లి ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్ రాయల శివకుమార్ బదిలీ అయిన సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, రాంరెడ్డి జగన్నాథరెడ్డి గురువారం ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ఎస్‌బిఐ కామేపల్లి బ్రాంచ్ (తాళ్ళగూడెం)లో వారు పనిచేసిన 3సంవత్సరాల కాలంలో బ్రాంచ్‌ని విజయవంతంగా నడిపి, అనతికాలంలోనే మంచి పేరు తెచ్చుకోవడం, సర్వీస్ గ్రామాలలో, ఖాతాదారుల అభిమానులు పొందడం, వారి పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇంకా సర్వీస్‌లో మరెన్నో ఉన్నత అధికారులు పదువులు పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎస్‌బిఐ సిబ్బంది రాకేష్, క్యాషియర్ వరప్రసాద్, గుగులోతు హరికృష్ణ, శివకృష్ణ, ఎస్‌కె పింటు, ఎస్‌కె ఖాజా, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## మురళిని అభినందించిన ఉపాధ్యాయులు

కామేపల్లి, జూన్ 8 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ఊట్కూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న కొలిపాక మురళికి 6వ, తరగతిలో మోడల్ స్కూల్‌లో సీటు వచ్చింది. దీంతో ఆ విద్యార్థి మురళిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.శ్యాంసుందర్, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్, సర్పంచ్, తల్లిదండ్రులు, తదితరులు గురువారం అభినందించారు. ప్రతిభను ప్రశంసించారు.

## ఎట్టకేలకు 108 వాహనానికి మరమ్మత్తులు పూర్తి

కామేపల్లి, జూన్ 8 ప్రభాతవార్త:

ఏజెన్సీ మండలాలైన కామేపల్లి, కారేపల్లి రోగులకు, ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించే 108 వాహనంకు ఎట్టకేలకు మరమ్మత్తు పనులు పూర్తి అయ్యాయి. పనులు పూర్తి కావడంతో వాహనం కామేపల్లి పీహెచ్‌సీ కేంద్రానికి గురువారం చేరుకుంది. దీంతో ముచ్చటగా 3నెలలు అనంతరం 2మండలాల్లో అత్యవసర వైద్య సేవలు తిరిగి పున: ప్రారంభమైయ్యాయి. వాహనం రావడంతో రోగులు, ప్రజలు పడుతున్న బాధలు ఇక తొలగిపోనున్నాయి.




## కామేపల్లిలో ఘనంగా చెరువుల పండుగ





కామేపల్లి, జూన్ 8 ప్రభాతవార్త:

ఊరూరా చెరువుల పండుగను గురువారం కోలాహలంగా పండుగ వాతావరణంలో నిర్వహించారు. రైతులు రైతు సమన్వయ సమితి సభ్యులు, మత్స్య కార్మికులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, అధికారులు, ఉద్యోగులు, అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, మహిళల భాగస్వామ్యంతో ఆనందోత్సాహంతో నిర్వహించారు. పంచాయితీ కార్యాలయం నుండి అంగడి రేవు వరకు బతుకమ్మ, బోనాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనలో పాల్గొన్న మండల స్పెషల్ ఆఫీసర్ జి.రవిబాబు, ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి, తహాశీల్దార్ కోట రవికుమార్, ఎంపీవో జీవీఎస్, అద్దంకి శ్రీరాణి, వైస్ ఎంపీపీ అజీర విజయలక్ష్మి, ఉప సర్పంచ్ అజ్మీర అర్జున్, మండల రైతు బంధు కో ఆర్డినేటర్ అంతోటి అచ్చయ్య, ఆర్కోపురం సర్పంచ్ జర్పల రామారావు, పంచాయితీ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్ బతుకమ్మ పాటలకు ఆడిపాడి సందడి చేశారు. అనంతరం జరిగిన సభలో సాగునీటి ప్రగతిని వివరించారు. సాగునీటి వనరులతో పల్లెలు సస్యశ్యామలం అవుతున్నాయన్నారు. మిషన్ కాకతీయతో చెరువులు కళకళలాడుతున్నాయని, భూగర్భ జలాలు మరింతగా పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.లలితమ్మ, అంగన్వాడీ టీచర్లు పిడమర్తి ఉపేంద్రమ్మ, వై.జ్ఞానమ్మ, ఏ.నిర్మల, డి.వసంత, లక్ష్మి, అజ్మీర రాజునాయక్, అజ్మీర శంకర్ నాయక్, గండమాల చందర్‌రావు, కన్నమాల రాంబాబు, భాగం రామారావు, అజ్మీర సుశీలభాయి, బుజ్జి, రజిత తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండల వ్యాప్తంగా చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి బానోత్ సునీతరాందాసు, ఐబి ఏఈలు ధారావత్ రమేష్, ధారావత్ వినోద్, ఎవో బి.తారాదేవి, పశువైద్యాధికారి డాక్టర్ గోపికృష్ణ, పిఆర్ ఏఈవాసు, సర్పంచ్‌లు జాటోత్ జాయ్ లూసీ, గుగులోత్ దేవి, గుగులోత్ భాషానాయక్, పంచాయతీ కార్యదర్శులు బి.రవికుమార్, హట్కర్ పార్వతి, భూక్యా వెంకటేష్, సామా మోహన్‌రెడ్డి, ఏఇవో వేదిత తదితరులు పాల్గొన్నారు.

## సుబాబుల్ తోట దగ్ధం, భారీ నష్టం

కామేపల్లి, జూన్ 8 ప్రభాతవార్త :



ఐదు ఎకరాల సుబాబుల్ తోట దగ్ధమై భారీ నష్టం వాటిల్లిన సంఘటన కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది బాధిత రైతులు, గ్రామస్తుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. ఓ రైతు చేలో చెత్తను కాల్చి వేస్తుండగా ఏపూరి రోశయ్య, జవ్వాది లక్ష్మి, పేరసాని ప్రసాద్‌ల సుబాబుల్ తోటకు ఆ మంటలు ఈదురు గాలుల వలన అంటుకొని దగ్ధం కావడం జరిగింది. దీంతో భారీ నష్టం వాటిల్లింది. పభుత్వం నష్టపరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని వారు దీనంగా ఏ కరువు పెడుతున్నారు. ప్రమాద సమాచారాన్ని తెలుసుకున్న అగ్నిమాపక అధికారులు, సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకొని మంటలను ఆర్పి వేశారు.

## పాఠ్య పుస్తకాల పంపిణీ

కామేపల్లి, జూన్ 8 ప్రభాతవార్త:

కొత్త లింగాలలో ఉచిత పాఠ్య పుస్తకాలను ఎంఇవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు గురువారం పాఠశాలలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు పున: ప్రారంభం నాటికి అన్ని పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు మండల అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డి.మాలిక, ఎండీ మున్వర్, కేటీ కృష్ణాపురం, జె.సత్యం, ఎం.నాగయ్య, శశికళాధర్, బి.చందా, సీఆర్పీలు రమేష్, మోహన్, సక్రం, చందులాల్, డి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.




# లీకుల పర్వం కిన్నెరసాని మంచినీటి పథకం

- ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతుంటే... నీటి సంబురాలా
- ప్రజల దాహార్తి తీరాలంటే కిన్నెరసాని నుంచి నూతన పైప్‌లైన్ నిర్మించాల్సిందే
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త: నియోజకవర్గ ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతుంటే పట్టించుకోని ప్రజా ప్రతినిధులు సాగునీటి సంబురాలు, చెరువుల సంబురాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. గురువారం జరిగిన పట్టణ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజలు తాగునీటి సమస్యతో అల్లాడుతున్నా ప్రజా ప్రతినిధులు కనీసం పట్టించుకోవడం లేదని, జిల్లా కేంద్రంలో నెలలో 15 రోజులు కూడా కిన్నెరసాని మంచినీటి పథకం ప్రారంభించింది మొదలు ఈ రోజుకు కూడా లీకుల తోటే సరఫరా సాగుతోందని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించేందుకు కోట్ల రూపాయల నిధులను వెచ్చించి చేపట్టిన కిన్నెరసాని మంచినీటి పథకంలో అవినీతి, అక్రమాలు, నాసిరకపు పైప్‌లైన్లు వేయడం వల్ల సంవత్సరం పొడవునా నీటి సరఫరాలో ఏదో ఒక చోట అంతరాయం ఎదురవుతుందని అన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించే విషయంలో కూడా అప్పటి ఎమ్మెల్యే వనమా, ఆయన తరయుడు అందిన కాడికి దోచెకున్నారని, విమర్శించారు. నియోజక వర్గంలో ఉన్న ప్రతీ ఒక్కరికి నీటిని అందించాలంటే కిన్నెరసాని పైప్‌లైన్ రీ డిజైన్ చేసి పూర్తి స్థాయిలో పారదర్శకతతో నూతనంగా పైప్‌లైన్ వేసినప్పుడు మాత్రమే ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందుతుందని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పేవన్ని అబద్ధాలని, జనాలు ఇకనైనా కళ్లు తెరవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శనిగరపు నిరంజన్‌కుమార్, అల్లకొండ శరత్, రాహుల్, డింపు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో పాడిగేదెలు మృతి



చంద్రుగొండ, జూన్ 8 - ప్రభాతవార్త: మండలంలోని రావికంపాడు గ్రామానికి చెందిన ఇమ్మడి రాంబాబు, కూసాల లక్ష్మీపతి, డి.వీరయ్య అనే రైతులకు చెందని మూడు పాడి గేదెలు గురువారం ఉదయం మేతకు వెళ్తూ గ్రామానికి ఆనుకొని వెళ్తున్న విద్యుత్ వైర్లు బుధవారం రాత్రి వచ్చిన గాలిదుమారానికి తెగిపడటంతో ఆటుగా వెళ్లిన గేదెలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి. మరికొన్ని ప్రాణాలతో బయటపడ్డాయి. మృతి చెందిన గేదెల విలువ ఒక్కొక్కటి రూ.75 వేలు ఉంటున్నట్లు రైతులు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ఊరూరా చెఱువుల పండగ

**చెఱువు కట్టలపై ఆడపడుచుల బతుకమ్మలతో ఆటపాట**



గుండాల, జూన్ 8 ప్రభాతవార్త : మండలంలో చెఱువు కట్టలపై తోరణాలతో ప్రత్యేకంగా అలంకరించి డప్పు వాయిద్యాలతో బోణాలు, బతుకమ్మలతో ఊరేగింపుగా వెళ్ళి ఊరూరా చెఱువుల పండగను గురువారం అంగరంగ వైభదంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో అధికార్లు ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రభుత్వం గత 10 సంవత్సరాల్లో సాధించిన ప్రగతిని వివరించారు. కట్మఐసమ్మ, నీటి పూజలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. మిషన్ కాకతీయ ద్వారా చెఱువుల పూడిక తీయడంతో జరిగిన ప్రయోజనాలను ప్రజలకు సంబంధిత అధికార్లు వివరించారు. అనంతరం మహిళలు బతుకమ్మ ఆట–పాటలతో అలరించారు. దీంతో చెఱువులవద్ద పండగ వాతావరణం నెలకొంది. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికార్లు, రైతులు, మహిళలు చెఱువుకట్టలపై సహపంక్తి భోజనాలు చేసారు. వివిధ శాఖల అధికార్లు, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా చెరువుల పండుగ



చంద్రుగొండ, జూన్ 8 - ప్రభాతవార్త: మండలంలోని అన్ని పంచాయతీల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం చెరువుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. 14 పంచాయతీల్లోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామస్తులను సమీకరించి చెరువుల పండుగను జరుపుకున్నారు. సాయంత్రం సమయంలో బతుకమ్మలను తీసుకొని గ్రామాల్లో మేళతాళాలతో ఊరేగింపు చేసుకుంటూ సమీపంలోని చెరువుల వద్దకు వెళ్లారు. బతుకమ్మ ఆడి చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా కట్టమైసమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో చెరువుల ప్రాధాన్యత ప్రభుత్వం చెరువుల అభివృద్ధికి చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. అనంతరం సామూహిక భోజనాలు నిర్వహించారు. ఆయా పంచాయతీల్లో చెరువుల పండుగ కార్యక్రమాలను ఎంపీడీవో రేవతి, తహసీల్దార్ రవికుమార్, ఐకేపీ ఏపీఎం సంతోష్, ఐపీడీఎస్ సీడీపీవో నిర్మలాజ్యోతి, ఎంపీవో తులసీరాంలు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా చెరువుల పండుగ

- బతుకమ్మలతో ఆడిపాడిన మహిళలు
- పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు






చుంచుపల్లి, జూన్ 8 - ప్రభాతవార్త: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చుంచుపల్లి మండలంలో చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. మండలంలోని రాంపురం, అబేద్కర్‌నగర్, పెనగడప, రుద్రంపూర్, 4 ఇంక్లైన్, విద్యానగర్ పంచాయతీల్లోని చెరువుల వద్ద కట్టమైసమ్మ తల్లికి పూజలు చేశారు. మహిళలు బతుకమ్మలతో ఆడిపాడి సందడి చేశారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని చింతలచెరువు వద్ద పూజలు చేశారు. గంగమ్మతల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ బదావత్ శాంతి, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, జెడ్పీసీఈవో విద్యాలత, ఎంపీడీవో మందా మంగమ్మ, ఎంపీవో గుంటి సత్యనారాయణ, ఐబీ ఏఈ కిషోర్, డిప్యూటీ ఈఈ రమణ, తహసీల్దార్ రామకృష్ణ, ఈజీఎస్ ఈసీ నాగరాజు, ఏపీవో రఘుపతి, టీఏలు అనీల్, స్వాతి, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



# చెరువుల పునరుద్దరణకు మిషన్ కాకతీయ సృష్టికర్త కేసీఆర్

- డీసీఎంఎస్‌వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు



పాల్వంచ, జూన్ 8 - ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర బ్రతుల సాగునీటి వెతలు తీర్చేందుకు, రైతుల సంక్షేమం కోసం చెరువుల పునరుద్దరణకై మిషన్ కాకతీయ పథకాన్ని సృష్టించిన మహోన్నత వ్యకినత, ముఖ్యమంత్రి కేసీఆర్ అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉతనసవాల్లో భాగంగా గురువారం ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్వంచ మండల పరిధిలోని నాగారం గ్రామంలోని రాముడు చెరువు, రంగాపురం గ్రామంలోని ఎర్రగుంట చెరువు వద్ద పండుగ వాతావరణం తలపించేలా పలు కార్యక్రమాలు నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం నుంచి చెరువుకట్ట వద్దకు బతుకమ్మలు, బోనాలు, డప్పువాయిద్యాలతో ఊరేగింపు చేశారు. కట్ట మైసమ్మ తల్లికి పూజలు చేసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగా ప్రసైఆద్, స్పెసల్ ఆఫీసర్ సీతారాం నాయక్, ఎంపీడీవో అప్పారావు, రూరల్ ఎస్సై శ్రీనివాస్, ఐసీడీఎస్ సీడీపీవో కనకదుర్గ, ఇరిగేషన్ డీఈ రాణి, ఏఈఈ మంగు, రంగాపురం సర్పంచ్ మాలోత్ హరి, నాగారం సర్పంచ్ బానోత్ రాజా, ఉప సర్పంచ్ రామలింగయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లెల శ్రీరాంమూర్తి, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, పెద్దమ్మగుడి డైరెక్టర్ కాటారపు లక్ష్మీనారాయణ, అశోక్, వార్డు మెంబర్ లక్ష్మీకాంత తదితరులు పాల్గొన్నారు.

# కులవృత్తులకు ఆర్థిక సాయం కోసం ధరఖాస్తులు చేసుకోండి

- బీసీ కులవృత్తులకు ప్రభుత్వం
రూ.లక్ష ఆర్థిక సాయం
- విలేఖరుల సమావేశంలో
ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



__కొత్తగూడెం, జూన్ 8 - ప్రభాతవార్త:__ తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతులకు చెందిన అన్ని కులవృత్తులు, చేతి వృత్తుల వారికిలక్ష రూపాయల వరకు ఆర్థిక సాయం చేసేందుకు సిద్దంగా ఉందని, అర్హులైన వారు ధరఖాస్తులు చేసుకోవాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ నెల 6వ తేదీన జీవో విడుదల చేశారని, ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు స్వీకరించేందుకు గౌరవ మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారని, బీసీ కులాలకు చెందిన అన్ని కులవృత్తులు, చేతి వృత్తులు చేసుకునే వారు కొత్తగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని, ఒక లక్ష ఆర్థిక సహాయం వెనుకబడిన తరగతుల కులవృత్తులు, చేతి వృత్తుల అభ్యున్నతికి వర్తిస్తుందని, కుటుంబంలో ఒకరికిమాత్రమే వస్తుందన్నారు. లబ్ధిదారుల వయస్సు 18 నుంచి 55 సంవత్సరాల లోపు ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు ఉండాలని, లబ్ధిదారులు గత ఐదు సంవత్సరాల్లో ఏ ప్రభుత్వ శాఖ, సంక్షేమ పథకాల ద్వారానైనా లబ్ధిపొందిన వారు కాకూడదని, అలాంటి వారికి రాదని అన్నారు. ఈ నెల 21 నుంచి 26వ తేదీ వరకు ధరఖాస్తుల పరిశీలన ఉంటుందని, కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా కమిటీ ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తుందని, కలెక్టర్ ఈ నెల 27 నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తీసుకఉంటారని, ఎంపిక జాబితాను కూడా వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారని, తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సంక్షేమ దినోత్సవం నాడు అనగా ఈ నెల 9వ తేదీన ముఖ్యమంత్రి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని, 15వ తేదీలోగా లబ్ధిదారులకు గ్రాంట్ ఒకేసారి విడుదల చేసి ఒకేసారి చెల్లింపు చేస్తారన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి, వేల్పుల దామోదర్, మండె వీరహన్మంతరావులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

__కొత్తగూడెం టౌన్, జూన్ 8 - ప్రభాతవార్త:__



సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని టీబీజీకేఎస్ నాయకులు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును కోరారు. పాత పాల్వంచలోని ఆయన నివాసంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి జీకేవోసీ సమస్యలపై విన్నవించారు. సింగరేణి ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని, కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించారు. ఎండీ రజాక్, కూసన వీరభద్రం, చెరిపల్లి నాగరాజు, విప్లవ్ రెడ్డి, భరత్, రఘు పాల్గొన్నారు.

## పూణె వెటరన్ వాలీబాల్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ జట్టు ప్రతిభ

__కొత్తగూడెం స్పోర్ట్స్, జూన్ 8 - ప్రభాతవార్త:__ ఇటీవల పూణెలో జరిగిన మాస్టర్ వాలీబాల్ 60 ప్లస్ వెటరన్ ఇంటన్నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పూణె జట్టు తెలంగాణ స్టేట్ హైదరబాద్ జట్టు ఫైనల్‌కు చేరుకొని తలపడ్డాయి. హైదరాబాద్ జట్టు బంగారు పతకం సాధించింది. ఈ జట్టులో చుంచుపల్లి మండలం ధన్‌బాద్‌కు చెందిన బి.శంకరయ్య బూస్టర్‌గా ఆడి అందరి మన్ననలు పొందారు. ఈ సందర్భంగా శంకరయ్యను మాజీ రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడాకారుడు బరిగెల భూపేష్, తూముల శ్రీనివాస్, శివప్రసాద్, ఇమంది ప్రసాద్‌లు అభినందించారు.



## ఛలో ఇందిరాపార్కు ధర్నాను విజయవంతం చేయండి

__చంద్రుగొండ, జూన్ 8 - ప్రభాతవార్త:__



ఛలో హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నాను జయప్రదం చేయండి అని ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు దాసురాం నాయక్ పిలుపునిచ్చారు. మండలంలోని బాల్యాతండా గ్రామంలో గురువారం లంబాడీ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆయన విడుదల చేశారు. తెలంగాణ ప్రభుత్వం గిరిజన ప్రజలను విచ్ఛిన్నం చేయడానికి పన్నాగం పన్నిందని, అందులో భాగంగానే 11 బీసీ కులాలను 35 లక్షల జనాభా షెడ్యూల్ తెగల్లో కలపడానికి అసెంబ్లీలో తీర్మానం చేసి తన కుటిల ప్రయత్నానికి శ్రీకారం చుట్టిందని, ఈ కులాలను ఆర్థిక సామాజిక, రాజకీయ వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెంది ఉన్నాయని, ఈ కులాలను ఎస్టీ జాబితాలు చేసినట్లైతే గిరిజన ప్రజల మనుగడకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని, అందుకే నంగారభేరి లంబాడీ హక్కుల పోరాట సమితి ఎల్‌హెచ్‌పీఎస్ ఎస్టీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వ్యతిరేకించాలని తీర్మానించారు. ఉమ్మడి జిల్లా ఇంచార్జి మోహన్ నాయక్, కేశవ్ నాయక్, లకావత్ నాగేశ్వరరావు, శంకర్ నాయక్, కిషన్ నాయక్, శివ నాయక్, భూక్యా కృష్ణ, మోహన్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయండి

__చంద్రుగొండ, జూన్ 8 - ప్రభాతవార్త:__



మండలంలోని ఆటో స్టాండ్ ఆటో డ్రైవర్ల సమావేశాన్ని సీపీఐ మండల కార్యదర్శి బొర్రా కేశవరావు అధ్యక్షతన నిర్వహించారు. ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిలర్ కంచర్ల జమలయ్య మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం జూన్ 11వ తేదీన కొత్తగూడెంలో జరిగే ప్రజా గర్జన బహిరంగ సభకు ఆటో డ్రైవర్లు, కారిమ్రకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ శ్రీను, హుస్సేన్, పెండ్యాల లక్ష్మీనారాయణ, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.




## మూడు రోజులపాటు కిన్నెరసాని వాటర్ బంద్

__కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 8 - ప్రభాతవార్త:__ కిన్నెరసాని ప్రధాన పైప్‌లైన్ మరమ్మతుల దృష్ట్యా మూడు రోజుల పాటు తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రఘు ఒక ప్రకటనలో తెలిపారు. రేగళ్ల వద్ద 800 పీఎస్‌సీ పైప్‌లైన్ లీకేజీల కారణంగా 8 నుంచి 10వ తేదీ వరకు మరమ్మతులు జరగుతాయని, ప్రజలు సహకరించాలని కోరారు.

## ఘనంగా చెరువుల పండుగ

__చుంచుపల్లి, జూన్ 8 - ప్రభాతవార్త:__



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా ఉరూరా చెరువుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని రుద్రంపూర్ పంచాయతీలో ఉన్న చెరువు వద్ద కట్టమైసమ్మ తల్లికి పూజలు చేశారు. ఎంపీడీవో మంగమ్మ, ఎంపీవో సత్యనారాయణ, రుద్రంపూర్ సర్పంచ్ గుమ్మడి సాగర్, ఎంపీటీసీ 2 పరమేష్, ఎంపీటీసీ ఆర్తీ మక్కడ్, ఉప సర్పంచ్ షాహిన్, సీపీఐ రాష్ట్ర సభ్యులు బందెల నర్సయ్య, బీఆర్ఎస్ నాయకులు రాసపల్లి రాజేంద్ర ప్రసాద్, వార్డు మెంబర్లు గూడెల్లి యాకయ్య, శివ పాల్గొన్నారు.

## పాల్వంచలో చలివేంద్రం ఏర్పాటు

__పాల్వంచ, జూన్ 8 - ప్రభాతవార్త:__




చలువాది ట్రస్టు వ్యవస్థాపకుడు, పాల్వంచ చాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలువాది ప్రకాష్ ఆధ్వర్యంలో పాల్వంచలో గురువారం చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. పాల్వంచలో 50 డిగ్రీలు దాటి పరుగులు పెడుతున్న సూర్యభానుడి ఎండకు మార్కెట్‌కు వచ్చే ప్రజలు అల్లాడిపోతున్నారని, వారికి తాగడానికి నీటిని అందించాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇందుకు రవి కిరాణం షాపు యజమాని రవి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సాక్షి సంజయ్, బొడ్ల మూడి మధు, అంగులూరి హరి, రెడినడ, జనతా కిరాణం, శశి, రంజిత్, కృపాకర్‌లు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు పద్ధతిన వైద్యాధికారుల పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

__కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 8 - ప్రభాతవార్త:__ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఒప్పంద ప్రాతిపదికన నేషనల్ హెల్త్ మిషన్‌లో ఖాళీగా ఉన్న 9 పోస్టులను అర్హత గల అభ్యర్థులకు నేరుగా ముఖాముఖి పద్ధతిన ధరఖాస్తులు కోరుతున్నట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ జేవీఎల్ శిరీష నోటిఫికేసన్ విడుదల చేశారు. ఎన్‌హెచ్‌ఎంలో ఖాళగా ఉన్న పోస్టుల్లో 3 పీడియాట్రిషియన్, 2 అనెస్తీషియా, 2 గైనాకాలజీస్ట్, 1 ఫిజియోలజిస్టు, 1 డెంటల్ టెక్నీషియన్‌లు ఉన్నాయని, ఆసక్తి, అర్హత కలిగిన వారు ఐడీవోసీలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో సంప్రదించాలని, ఈ నెల 9 నుంచి 12వ తేదీ వరకు జరిగే ముఖాముఖిల్లో పాల్గొనాలని కోరారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీతో

# మత్స్యరంగానికి వెన్నుముకగా నిలుస్తున్నాం

**- ప్రకాశం స్టేడియంలో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్**

**- ప్రారంభించిన ఎమ్మెల్యే వనమా, కలెక్టర్ అనుదీప్**



*కొత్తగూడెం, జూన్ 8 - ప్రభాతవార్త:*

ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంతో మత్స్యరంగానికి వెన్నుముకగా నిలుస్తున్నామని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం పట్టణంలోని ప్రకాశం స్టేడియం క్రీడా మైదానంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను జిల్లా కలెక్టర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం ఆదర్శంగా నిలిచిందని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకంతో పాటు సమీకృత మత్స్య అభివృద్ధి పథకం కూడా మత్స్యకారుల్లో విశ్వాసాన్ని, భరోసాను కల్పించాయని అన్నారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులు పూడికతీత ఫలితంగా చెరువుల్లో నీటి సామర్థ్యం పెరగడం, తదితర కార్యక్రమాల పర్యావసానంగా జలవనరుల సామర్థ్యంతో చేపలు పెంపకానికి అనువుగా ఉందని అన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఫిష్ ఫెస్టివల్‌ను ప్రజలు సందర్శించాలని కోరారు. అనంతరం కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ... మత్స్య సంపద పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాల వల్ల ఫలితాలు వస్తున్నాయని, జిల్లాలోనివివిధ సంఘాల నుంచి చెరువుల ద్వారా వివిధ రకాలైన చేపలతో ఎంతో రుచికరమైన ఆహారాన్ని తయారు చేశారని అభినందించారు. మూడు రోజుల పాటు ఈ ఫెస్టివల్ జరగనుందని, చేపలతో ఇన్ని రకాల వంటలు చేయొచ్చనేది ఇప్పుడే చూస్తున్నామని, చాలా రకాలు చేశారని అన్నారు. ప్రజలు ఫుడ్ ఫెస్టివల్‌ను సందర్శించి చేపల వంటకాలను రుచి చూడాలని కోరారు. చేపలు వినియోగం వల్ల మంచి ప్రోటీన్లు వస్తాయన్నారు. వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఈ ఏడాది 743పై చిలుకు చెరువుల్లో నూరుశాతం సబ్సిడీపై కోటి 77 లక్షల చేప పిల్లలు వేసినట్లు చెప్పారు. 50కి పైగా ఉన్నటువంటి సొసైటీల్లో 3 వేల పైగా ఉన్నటువంటి మత్స్యకారులు, సొసైటీలో లేని జీవనం సాగిస్తున్న మత్స్యకారుల కుటుంబాలకు జీవనోపాధి కల్పించినట్లు చెప్పారు. అనంతరం చేపలతో చేసిన వివిధ రకాల ఆహారాలను తిని చాలా రుచిగా ఉన్నాయన్నారు. అనంతరం మత్స్యశాఖ సిబ్బంది ఎమ్మెల్యే వనమాను, కలెక్టర్ అనుదీప్‌లను సన్మానించారు. వలలను బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, చుంచుపల్లి ఎంపీపీ బదావత్ శాంతి, జిల్లా మత్స్యశాఖాధికారి వీరన్న, తహసీల్దార్ కృష్ణప్రసాద్‌లు పాల్గొన్నారు.





## ఉత్సాహంగా ఊరూరా చెరువుల పండుగ సంబురాలు

**-తుమ్మలచెరువు వద్ద 6గ్రామపంచాయతీల ప్రజల కోలాహలం**

**-బోనాలు,బతుకమ్మలతో మహిళల సందడి**

**-హాజరైన భద్రాద్రికొత్తగూడెం ఎస్పీ డాక్టర్ జి వినీత్**

*అశ్వాపురం,జూన్08,ప్రభాతవార్త.*





రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో మండలప్రజలు ఊరూరా చెరువుల పండుగను ఉత్సాహంగా నిర్వహించారు. మండలంలోని 16గ్రామ పంచాయతీల ప్రజలు వారికి అందుబాటులో వున్న చెరువువద్ద, తుమ్మలచెరువు పంచాయతీ ప్రజలు చెక్‌డ్యాం వద్ద, మొండికుంట, మల్లెలమడుగు, రామచంద్రాపురం, నెల్లిపాకబంజర, ఆనందాపురం, సీతారామపురం గ్రామ పంచాయతీల ప్రజలు కాకతీయుల కాలంనాటి సుప్రసిద్ధ తుమ్మలచెరువు వద్ద ఉత్సవాలు జరుపుకున్నారు. తుమ్మలచెరువు కట్టపైవున్న శ్రీ ఆంజనేయస్వామి, కట్టమైసమ్మకు ఇరిగేషన్ సీఈ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. సాయంత్రం వీఓఏల ఆధ్వర్యంలో బోనాలు చేసి చెరువువద్ద వున్న ముత్యాలమ్మకు నైవేద్యం సమర్పించారు. ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు తుమ్మలచెరువు నీటికి హారతిపట్టి పూజలుచేశారు. అనంతరం మహిళలు బతుకమ్మ ఉయ్యాల పాటలతో నృత్యాలు చేశారు. అనంతరం బతుకమ్మలను తుమ్మల చెరువులో నిమజ్జనం చేశారు. సాయంత్రం ఏడుగంటలకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఆరుగ్రామపంచాయతీల ప్రజలు ఒకేచోట ఉత్సవాలు జరుపుకోవడం చాలా అరుదని, ముఖ్యమంత్రి కేసీఆర్ చెరువులపై ప్రత్యేక దృష్టి సారించడంతో ఇది సాధ్యమైందన్నారు. జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ మాట్లాడుతూ కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమపథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. మొండికుంట సర్పంచ్ మర్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తుమ్మలచెరువు నమ్ముకొని వేలాదిమంది జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీని ప్రజాప్రతినిధులు శాలువాతో ఘనంగా సన్మానించారు. శ్రీశివ కామేశ్వరి గ్రూప్స్ చైర్మన్ దోసపాటి పిచ్చేశ్వరరావు ఎస్పీని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరు గ్రామ పంచాయతీల సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ డీఈలు శ్రీనివాస్, రమేష్‌బాబు, రాంబాబు అశ్వాపురం సీఐ చెన్నూరి శ్రీనివాస్ ప్రజలు పాల్గొన్నారు. ఉత్సవాలకు హాజరైన వారందరికి రాత్రివేళ భోజనాలు ఏర్పాటు చేశారు.

## జిల్లా డయాగ్నస్టిక్ సెంటర్‌కు ప్రశంసా పత్రం

**- అభినందించిన కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం, జూన్ 8 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం జిల్లా ఆస్పత్రికి అనుబంధంగా ఉన్న తెలంగాణ డయాగ్నస్టిక్స్ టీహబ్ లేబరేటరీని గత నెలలో జాతీయ కేంద్ర లేబరేటరీ నాణ్యతా ప్రమాణాల సంస్థ వారి నుంచి అత్యున్నతమైన ఖచ్చితమైన ప్రమాణాలు పాటిస్తూ లేబరేటరీ పరీక్ష నివేదికలను ప్రజలకు అందిస్తున్నందుకు గాను వారి నుంచి ప్రశంసా పత్రాన్ని, సర్టిఫికెట్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ చేతుల మీదుగా వాటిని ఆవిష్కరించారు. జిల్లా వైద్యాధికారి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, వైద్యాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ లేబరేటరీ నాణ్యతా ప్రమాణాల కేంద్రం నుంచి ఈ పత్రాన్ని మన కొత్తడెం జిల్లా పొందినందుకు చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఇటువంటి పత్రాన్ని కేవలం ఖచ్చితమైన నివేదికలు అందించే లేబరేటరీలకు మాత్రమే అందించడం జరుగుతుందని అన్నారు.

## ఊరూరా చెరువుల పండుగ

*ఇల్లెందు రూరల్, జూన్ 8 - ప్రభాతవార్త:*

మండలంలోని ఒడ్డుగూడెం గ్రామ పంచాయతీలో ఘనంగా చెరువుల పండుగను నిర్వహించారు. పల్లెల్లో ఉన్నటువంటి రైతులు చెరువు పండుగను ఎంతో సంతోషంగా సంబురాలు జరుపుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తెలంగాణలో చెరువుల పూడిక, చెరువుల మత్తడి అలుగులు నిర్మించడం చేపల పెంపకం మత్స్యకారుల కుటుంబాల్లో ఎంతో సంతోషకరమైన జీవితాలను ఏర్పాటు చేసింది. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడినటువంటి ఊరూరా చెరువుల పండుగను సంతోషంగా జరుపుకుంటున్నారు. ఆనాడు తెలంగాణలో పాలిస్తున్నటువంటి కాకతీయులు నిర్మించిన అనేక చెరువులను మళ్లీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పునరుద్దరించి పల్లెల్లో ఎంతో శోభాయమానంగా ఎలిగేటట్టుగా చెరువులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# కేసీఆర్ కృషి, పట్టుదలతో తెలంగాణలో చెరువులు కళకళలాడుతున్నాయి

**- మిషన్ కాకతీయ ద్వారా చెరువులకు కొత్తరూపం**

**- చుంచుపల్లి, సుజాతనగర్‌లో చెరువుల పండుగ**

**- పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**





*చుంచుపల్లి/సుజాతనగర్, జూన్ 8 - ప్రభాతవార్త:*

సీఎం కేసీఆర్ కృషి, పట్టుదలతో తెలంగాణలో చెరువులు జలకళతో కళకళలాడుతున్నాయని, మిషన్ కాకతీయ ద్వారా చెరువులకు కొత్తరూపం వచ్చిందని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. చుంచుపల్లి మండలంలోని ఎన్‌కేనగర్‌లో ఉన్న చింతలచెరువు వద్ద, సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువు వద్ద జరిగిన చెరువుల పండుగ సంబురాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కట్ట మైసమ్మ తల్లికి పూజలు చేశారు. ఈ సందర్భంగా మహిళల బతుకమ్మ, ఆటపాటా, డీజే, డప్పు వాయిద్యాలు సందడి చేశాయి. అనంతరం రైతులకు భోజనాలు వడ్డించారు. సీఎం కేసీఆర్ పట్టుదలతోనే సీతారామా ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని, చెరువుల్లో ఉచిత చేప పిల్లలు వేసి మత్స్యకారులకు సంపదను సృష్టించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, కాసాని ఐలయ్య, కంచర్ల చంద్రశేఖరనరావు, ఎంపీపీలు భూక్యా సోనా, బదావత్ శాంతి, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, తహసీల్దార్ సునీల్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటలక్ష్మీ, ఈఈ అర్జున్, డీఎఫ్‌వో వీరన్న, ఎంపీటీసీలు, అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## అకిట్స్‌లో చక్రవ్యూహం సినిమా టీం సందడి

*సుజాతనగర్, జూన్ 8 - ప్రభాతవార్త:*



మండలంలోని వేపలగడ్డలో ఉన్న అబ్దుల్‌కలాం ఇంజనీరింగ్



కళాశాలలో చక్రవ్యూహం సినిమా టీం సందడి చేశారు. ఈ కాలేజీలో చదివిన పూర్వ విద్యార్థి, చిత్రం హీరో వివేక్ త్రివేది మాట్లాడుతూ... తాను ఇదే కాలేజీలో చదువుకోవడం గర్వకారణంగా ఉందని అన్నారు. యాజమాన్యం, అధ్యాపకులు ప్రోత్సాహం తన ఎదుగుదలకు ఎంతగానో దోహదపడ్డాయని అన్నారు. కొత్తగూడెం బిడ్డనని చెప్పడానికి గర్వపడుతున్నానని అన్నారు. ఈ సందర్భంగా హీరోను సన్మానించారు. కరస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ వి.సీతారాం ప్రసాద్, ఏవో శ్రీకాంత్, సాంబశివరావు, హెచ్‌వోడీలు బాబురావు, ఉపేందర్, మునీర్, కృష్ణమోహన్, రవికిరణ్, లక్‌పతిలు పాల్గొన్నారు.

## ఘనంగా చెరువుల పండుగ

*జూలూరుపాడు, జూన్ 8 - ప్రభాతవార్త:*

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గురువారం సాయంత్రం చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు బతుకమ్మలతో డీజే చప్పుళ్లకు స్టెప్పులేస్తూ చెరువుల వద్దకు చేరుకున్నారు. పంచాయతీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో చెరువుల పండుగను నిర్వహించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ప్రత్యేక ఇంచార్జి సీఐ రాయల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.



## బేకరి యజమానిపై దాడి

**- ముగ్గురిపై కేసు నమోదు**

*పాల్వంచ క్రైం, జూన్ 8 - ప్రభాతవార్త:*

కార్మిక ప్రాంతమైన రామవరం ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు కలిసి నవభారత్‌కు వచ్చారు. ప్రధాన కూడలి వద్ద నుంచి బ్రదర్స్ బేకరికి కేక్ తీసుకునేందుకు వెళ్లి యజమానితో వాగ్వాదానికి దిగారు. ఈ నేపద్యంలోనే వారందరూ ముకుమ్మడిగా యజమానిపై భౌతిక దాడి చేశారు. జాతీయ రహదారిపై వీరంగం సృష్టించారు. స్థానిక సమాచారం మేరకు పాల్వంచ పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని అల్లరిమూకలను అదుపులోకి తీసుకున్నారు. బేకరీ యజమానిపై దాడికి పాల్పడినందుకు ఏడుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై నరేష్ తెలిపారు. నింధితుల్లో చుంచుపల్లి మండలం బదావత్ తండాకు చెందిన ఓ యువకుడు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో ముగ్గురిపై కేసు నమోదైంది. వారిలో శ్రీకాంత్, బబ్లూ, మరొకరు ఉన్నారు. బేకరీ యజమాని జ్యోతి మనోహర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ ఊరూరా చెరువుల బతుకమ్మల పండుగ

*ఆళ్లపల్లి ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం అంగరంగ వైభవంగా చెరువుల బతుకమ్మల పండుగ మిషన్ కాకతీయ డిఈ వెంకటేశ్వరరావు, ఏఈ దుర్గాప్రసాద్, ఎమ్మార్వో సాదియా సుల్తానా, ఎంపీడీఓ రామారావు, జడ్పిటిసి కొమరం హనుమంతు, ఎంపీపీ మంజు భార్గవి ఆధ్వర్యంలో ఊరూరా చెరువుల బతుకమ్మల పండుగ మండలంలోని ఆడబిడ్డలు పాల్గొని బోనాలతో బతుకమ్మలతో అంగరంగ వైభవంగా డప్పుసప్పుల మధ్య వాయిద్యాలతో చెరువులు గట్టుకు చేరుకొని కట్టమైసమ్మకు బోనాల సమర్పించి వారి ఆటపాటలతో ఆడి తెలంగాణ బతుకమ్మ పండుగ అంటే ఏంటో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. బతుకమ్మ ఆడిన ఆడిన ఆడబిడ్డలకు, గ్రామస్తులకు భోజనాలు ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా బతుకమ్మల పండుగ మండల కేంద్రంలో అన్ని గ్రామాల చెరువుల వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పాయం నరసింహారావు, మండల రైతు బంధు సమన్వయ అధ్యక్షుడు కొమరం వెంకన్న, గ్రామపంచాయతీ సర్పంచులు, వివిధ అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## ఎన్.బి.ఐ.టిలో నెహ్రూ యువ కేంద్రం యూత్ ఫెస్టివల్

*ఖమ్మం విద్యా విభాగం, జూన్ 8, ప్రభాతవార్త:*





జిల్లా నెహ్రూ యువ కేంద్రం, ఖమ్మం ఎస్.బి.ఐ.టి ఇంజనీరింగ్ కళాశాల ఎస్.ఎస్. ఎస్. విభాగం ఆధ్వర్యంలో గురువారం కళాశాల ఆవరణలో యువ 2023 కార్యక్రమం ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెర్ సభ్యులు నామా నాగేశ్వరరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. తెలంగాణ రాక ముందు తెలంగాణ కోసం పోరాడిన వారిని గేలిచేసిన వారిని ప్రస్తుత అభివృద్ధితో ముక్కునవేలేసుకునేలా ( పభుత్వం పని చేస్తుందన్నారు. అనంతరం ప్రత్యేక అతిధిగా హాజరైన రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర మాట్లాడుతూ ఐటి రంగంలో అమెరికా స్థాయిలో హైదరాబాదు అభివృద్ధి సాధించిందన్నారు. అదే విధంగా అమెరికాలో ఏర్పాటు చేసిన 5 కంపెనీలను ఐటి శాఖ మంత్రి కేటీఆర్ చొరవతో హైదరాబాదులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత యువత అభివృద్ధి కోసం ( పభుత్వం కంకణం కట్టుకుందని దీనిలో భాగంగానే ఐటి రంగాన్ని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.వై.కె.డిస్ట్రిక్ యూత్ ఆఫీసర్ సి. అన్వేష్, భాను ప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజు కుమార్, ఎన్.ఎస్.ఎస్. జిల్లా అధికారి శ్రీనివాసరావు, కళాశాల డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలలోని ముగ్గులను పరిశీలించిన మేయర్ నీరజ

*ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం రంగోలి కార్యక్రమాన్ని లకారం ట్యాంకుబండ్‌పై నగరపాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో మహిళలు వేసిన ముగ్గులను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పరిశీలించారు. సుమారు 300 మంది పాల్గొనడం జరిగింది. ఒకటి, రెండు, మూడు బహుమతులతో పాటు పదిమందికి కన్సలేయన్స్ బహుమతులు పాల్గొన్న అందరికి అందజేస్తానని తెలిపారు.

**-భక్త రామదాసు కలక్షేత్రంలో :** 13వ తారీకు జరిగే మహిళా సంక్షేమ దినోత్సవం కార్యక్రమంలో వీరికి బహుమతులను అందజేస్తారని మెప్మా డిఎంఓ సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, సహాయ కమిషనర్ మల్లీశ్వరి, డిఈ స్వరూపరాణి, శ్రీదేవి, సిఓలు, ఆర్‌పీలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## ఆటపాటలతో ఊరూరా చెరువుల పండుగ

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 8:



మణుగూరు మండలంలో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆటపాటలతో ఊరూరా చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామ పంచాయతీలోని చెరువుల వద్దకు డప్పు చప్పుల్లు, బోనాలు, బతుకమ్మలతో మత్స్యకారుల వలలతో ఊరేగింపుగా అన్ని వర్గాల ప్రజలు, రైతులు తరలి వెళ్లి చెరువు కట్టపైన కట్టమైసమ్మకు, చెరువు నీటికి పూజలు చేశారు. ఈసందర్భంగా చెరువు కట్టను అందమైన ముగ్గులు, పచ్చని తోరణాలతో అందంగా అలంకరించారు. అనంతరం సభ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అందరూ కలిసి చెరువు కట్టపైన సహపంక్తి భోజనాలు చేశారు. నీటిపారుదల శాఖ అధికారులతో పాటు పలు ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

### -మణుగూరు ఎక్సైజ్ సీఐకు వినతి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 8:



మణుగూరు మండలంలోని ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు విచ్చల విడిగా ఉండడంతో యువత మద్యంకు బానిసలవుతున్నారని వెంటనే బెల్ట్ షాపుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జాతీయ వినియోగదారుల, మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మందడి సంజీవరావు గురువారం మణుగూరు ఎక్సైజ్ సీఐ రామ్మూర్తిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కమిటీసభ్యులు పాల్గొన్నారు.

## అందరూ ఐక్యంగా ముందుకు నడవాలి

### -సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 8:

బొగ్గు ముఠా కార్మికులు అందరూ కలిసి ఐఖ్యంగా ముందుకు నడవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన గురువారం మణుగూరు పట్టణంలోని బొగ్గు ముఠా కార్మికుల కార్యాలయంలో జరిగిన ఆ సంఘం పదవ మహాసభలో పాల్గొని మాట్లాడారు. మీ హక్కుల సాధనకు సీపీఐ అండగా ఉంటుందని అన్నారు. ఈ నెల 11న కొత్తగూడెంలో జరిగే సీపీఐ ప్రజా గర్జన సభకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపు నిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. తొలుత ఆయన ఏఐటీయూసీ జెండాను ఎగరవేశారు. ఈ సమావేశంలో అక్కి నర్సింహారావు, ఎస్కే సర్వర్, వీరమల్లు, జక్కుల రాజబాబు, లింగస్వామి, కోటయ్య, రాము, భాస్కర్, వీరన్న, సతీష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు..



# ఘనంగా ఊరూరా చెరువుల పండుగ

మణుగూరు రూరల్,జూన్ 08 ప్రభాతవార్త:



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పదిధిలోని నాయుడు కుంట చెరువు వద్ద ఊరురా చెరువుల పండగా కార్యక్రమం గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. చెరువు పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు,ముళ్ల పొదలను మున్సిపాలిటీ కార్మికులు తొలగించారు. మెప్మా సిబ్బంది,నగర దీపికలు, స్థానిక మహిళలు చెరువుగట్టుపై ముగ్గులు, తోరణాలతో అందంగా అలంకరించారు. అనంతరం డప్పులు, బోనాలు, బతుకమ్మలతో ఊరేగింపులా చెరువు వద్దకు చేరుకొని బతుకమ్మ ఆటపాటలతో,డీజే సౌండ్‌తో సంబరాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జెడ్పిటిసి పోశం నర్సింహరావు పాల్గొని.. కట్టమైసమ్మకు, చెరువుకు ప్రత్యేక పూజలు చేశారు. ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా చెరువు ప్రాంతంలో అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు మున్సిపల్ కమీషనర్ ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ.సత్యనారాయణ, ప్రవీణ్, సరిత,.మాదవి,మెప్మా నాసర్‌పాష, జవాన్లు ,గ్రామ దీపికలు ,మెప్మా సిబ్బంది,బిఆర్ఎస్ పార్టీ నాయకులు అడప అప్పారావు, రమిరెడ్డి,ముస్లిం నాయకులు రహీంపాష తదితరులు పాల్గొన్నారు. అనంతర మహిళలు,మున్సిపల్ అధికారులు,కార్మికులు స్థానిక ప్రజలు భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మణుగూరు గ్రామ పంచాయితీలో:** దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండగా జడ్పిటిసి పోశం నర్సింహరావు,మణుగూరు తహశీల్దార్ నాగరాజు, ఎంపిడివో, చంద్రమౌళి, ఎంపిఓ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఊరూరా చెరువుల పండగా డప్పులతో ఘనంగా నిర్వహించారు.

## సింగరేణి ప్రైవేట్ కన్వీనెన్స్ డ్రైవర్లకు పెరిగిన వేతనాలు అమలు చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 8:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ప్రైవేట్ వాహన డ్రైవర్లకు పెరిగిన వేతనాలు అమలు చేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో గురువారం ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్‌ను కలిసి వినతి పత్రం అదజేశారు. ఎస్‌డీ నాసర్‌పాషా, మంగీలాల్, భావ్‌సింగ్, శ్రీనివాసరావు, రజబ్‌అలి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11న టీడీపీ ఆత్మీయ సమ్మేళనం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 8:



ఈ నెల 11న కరకగూడెం మండలంలోని రాళ్లవాగు వద్ద పినపాక నియోజకవర్గం టీడీపీ పార్టీ ఆత్మీయ సమేళనం నిర్వహించనున్నట్లు, ఈ సమ్మేళన కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు, నందమూరి అభిమానులు పెద్ద సంఖ్యాలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆపార్టీ నాయకురాలు , సమితిసింగారం సర్పంచ్ బచ్చల భారతి కోరారు, ఆమె గురువారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. అన్ని మండలాల్లోని టీడీపీ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆమె కోరారు.

## మెడికల్ షాపుల్లో తనిఖీలు

కరకగూడెం,ప్రభాతవార్త:



మండలంలోని మెడికల్ షాపులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డ్రగ్ ఇన్స్‌పెక్టర్ సంపత్‌కుమార్ గురువారం తన సిబ్బందితో కలిసి కరకగూడెంలో 4 మెడికల్ షాపులను తనిఖీలు నర్వహించారు.ఈ సందర్భంగా బిల్‌బుక్స్,మందుల అమ్మకాల వివరాలు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.తప్పని సరిగా బిల్‌బుక్ మేంటెన్ చేయాలని,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాదారణ తనిఖీల్లో భాంగంగానే తనిఖీలు చేసినట్లు తెలిపారు.

## ఘనంగా చెరువుల పండుగ సంబురం

కరకగూడెం,భాతవార్త:



దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా చెరువుల పండుగ సందర్భంగా కరకగూడెం మండలం పరిధిలోని తన స్వ గ్రామమైన కుర్నపల్లిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కంతారావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవంలో భాగంగా చెరువును కుర్నపల్లి చెరువును సందర్శించారు.అనంతరం సంతోషంతో చెరువులో దూకి ఈత కొట్టారు.ఈ సందర్భంగా రైతులకు మృగశిర కార్తెశుభాకాంక్షలు తెలిపారు.బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో అలరించారు. వంటా వార్పుకూడా అక్కడే ఏర్పటు చేశారు,ఈ సందర్భంగా రైతలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేపల పెంపకంపై దృష్టి సాధించ లేదని బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే మత్స్య సంపదకు పనాదులు వేశారని దానిలో భాగంగానే మత్స్య సంపద పెరుగుతుందని అన్నారు.స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత మత్స్య రంగానికి ఊపిరి పోసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు.రాష్ట్రంలో మత్స్య సంపద అభివృద్ధికి అద్బుతాలు లభించాయని పేర్కొన్నారు.ప్రభుత్వం అన్నిరంగాల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. మత్స్యకారులు జీవితాలలో వెలుగులు నింపేందుకు వారికి ఆర్థిక స్వలంబన కల్పించేందుకు సీఎం కేసీఆర్ ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని కూడా ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.రాష్ట్ర కుల వృత్తులను కాపాడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందుకు చేరువులను అభివృద్ధిచేసి చేపలను పెంచే విధంగా అనువైన వాతవరణాన్ని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.

## ప్రజల ఆరోగ్యాలపై పట్టింపులేని ఎమ్మెలే రేగా

కరకగూడెం,ప్రభాతవార్త:

కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ ఆద్వర్యంలో సమావేశం నిర్వహించిన మండల కాంగ్రెస్ అద్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగీ,టైఫాయిడ్, మలేరియ వంటి విష జ్వరాలతో మండల ప్రజలు చనిపోతున్నారని 12 రోజుల వ్యవధిలో ముగ్గరు మృత్యువాత పడ్డారని కొన్నిగ్రామాల్లో ఇంటికి ఇద్దరు,లేదా ముగ్గురు,జ్వరాలతో ఆసుపత్రిలలో చేరుతు చికిత్స పొందుతున్నారని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు సొంతమండల ప్రజలు ముగ్గరు చనిపోయినా వారిని 10 వేల రూపాయలు ఆర్ధిక సాయం చేశారు కాని,ముందే ప్రజల ఆరోగ్యం,వారి సమస్యలను పట్టించుకుని ఉంటే ఇలాంటి పరిస్థితి ఏర్పడేది కాదని అన్నారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో తగినన్ని సదుపాయలు లేనందుకు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లలేక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. అదేవిధంగా మండల ప్రజలు పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రతకూడా పాటించాలన్నారు.

# జేకే-5 ఓసీని సందర్శించిన సేఫ్టీ జీఎం



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఉపరితల గనిని కొత్తగూడెం రీజియన్ సేఫ్టీ జీఎం జె.కుమారస్వామి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రోజువారి ఉత్పత్తి, రవాణా, ఓబీ వెలికితీత, వివరాలను ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్వారీలోని పని ప్రదేశాలను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ప్రదేశాలలో ఉద్యోగులందరూ అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా వారికి ఎస్ఓపీలు, సీఓపీలు చెప్పాలని, ఉద్యోగులకు వారి పనిపై వారికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని, హైవాల్ దగ్గర్లో పనిచేసేటప్పుడు అన్ని జాగ్రత్తలు పాటించాలని, ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా సంస్థ నిర్ధేశించిన ఉత్పత్తిని రక్షణతో సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, గని మేనేజర్ పూర్ణచందర్, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, ఇంజనీర్ దేవేందర్‌నాయక్, మైన్ సర్వే అధికారులు నాగేశ్వరరావు, శ్రీనివాస్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగరేణి క్వార్టర్లను కార్మికులకు ఇవ్వాలని వినతి



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలో అన్యాక్రాంతం అవుతున్న కంపెనీ క్వార్టర్లను కాపాడాలని, ప్రస్తుతం నివశిస్తున్న కార్మికులకు పక్కన ఉన్న ఇంకొక క్వార్టర్‌ను కలిపి డబుల్ బెడ్‌రూమ్‌గా మార్చాలని కోరుతూ గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య మాట్లాడుతూ ఏరియాలో 1500 క్వార్టర్లు ఉన్నాయని, 645 మంది కార్మికులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. దీనితో చాలా క్వార్టర్లు అన్యాక్రాంతం అవుతున్నాయని, కొంత మంది అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని దీనివల్ల కంపెనీ అప్రతిష్టపాలు అవుతోందని తెలిపారు. సింగరేని వివిధ ఏరియాల్లో మణుగూరు, భూపాలపల్లి, సత్తుపల్లి లాంటి ఏరియాలో కార్మికులకు సౌలభ్యంగా డబుల్ బెడ్ రూమ్ క్వార్టర్లను నిర్మించి ఇచ్చారని, ఇల్లెందు ఏరియాలో చాలా ఏళ్ల క్రితం నిర్మించిన క్వార్టర్ల వలన కార్మికులకు అసౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం కార్మికుడు నివశిస్తున్న క్వార్టర్లు ఎస్డీ, సీటూ, చుమ్మిని క్వార్టర్స్ ఉన్నాయని ఇల్లెందులో ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా క్రొత్త క్వార్టర్లు నిర్మించే పరిస్థితి లేదని, ప్రస్తుతం కార్మికుడు నివశిస్తున్న క్వార్టర్ పక్కన ఖాళీగా ఉన్న క్వార్టర్‌ను అనుసందానం చేసి డబుల్ బెడ్ రూమ్‌గా మార్చి కార్మికులకు కేటాయించాలని కోరారు. క్వార్టర్లలో అనేక సమస్యలు నెలకొన్నాయని, తలుపులు, సీలింగ్, ఎలక్ట్రికల్, ఫ్లోరింగ్‌లు సమస్యలు నెలకొన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని ఆ వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో ఇల్లెందు బ్రాంచి ఉపాధ్యక్షుడు ఎస్వీ రమణ, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్‌లు పాల్గొన్నారు.

## జూలై 4,5 తేదీల్లో పీవైఎల్ రాష్ట్ర మహాసభలు

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :




జూలై 4,5 తేదీల్లో ఇల్లెందులో జరిగే ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు దేశెట్టి సాయిరెడ్డి, ఇందూరి సాగర్‌లు పిలుపునిచ్చారు. గురువారం ఇల్లెందులోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 ఏళ్ల గడిచినా నేటికి నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగులకు ఆత్మహత్యలే శరణమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపి ప్రభుత్వం హిందూ మతోన్మాదం పేరుతో పరిపాలన సాగిస్తూ ప్రజలను, యువతను మభ్యపెడుతున్నారని విమర్శించారు. మహిళా మల్లయోధులపై లైంగి వేధింపులకు పాల్పడిన ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్‌సింగ్‌పై చర్యలు తీసుకొని పదవి నుంచి తొలంగించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. గత పోరాట కార్యక్రమాలను సమీక్షించుకొని, భవిష్యత్ పోరాట కర్తవ్యాలను రూపొందించుటకు జరుగుతున్న ఈ మహాసభలను జయప్రదం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు దేశెట్టి సాయిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు పర్షిక రవి, కోలా లక్ష్మినారాయణ, కునుకుంట్ల సైదులు, తిరుపతి, బేజాడి కుమార్, చింత నరసింహారావు, సామ పాపయ్యలు పాల్గొన్నారు.

## మండలంలో భూక్య సంజీవ నాయక్ విస్తృత పర్యాటన

టేకులపల్లి, ప్రభాతవార్త: గురువారం విస్తృతంగా సేవలాల్ సేన వ్యవస్థాపక అద్యక్షుడు భూక్య సంజీవ్‌నాయక్ పర్యాటించారు. ఈ సందర్భంగా లచ్చుతండా గ్రామానికి చెందిన జాటోత్ రాంసింగ్ గృహప్రవేశానికి, దాసుతండా గ్రామానికి చెందిన బానోత్ కిషన్‌పార్వతి దంపతుల కఉమార్తె వివాహమ హోత్స వానికి, చుక్కాలబోడు నాగేందర్ రేణుక, బిల్లుడుతండా ఎంపీటీసీ సోదరు సుమన్ దంపతులను దంపతుల అశీర్వదించారు. గత రెండు రోజుల క్రీతం ఆనారోగ్యంతో మృతిచెందిన రాములు కుటుంబాన్ని, వెంకట్యా తండాలో ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో చనిపోయిన బోడ శ్రీరాములు కుటుంబాని, తోమ్మిదోమైలుతండాలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన తేజావత్ సీతారాములు, కవిత ,పాల్తియ శ్రీనులను, కోటల్లగ్రామానికి చెందిన చీమల పుల్లయ్య చెరువులో పడి చనిపోవడంతో వారి కుటుంబాని పరామర్శించారు. ఆనంతరం భీమ్‌సింగ్ తండాకు చెందిన అనిల్ ఆరోగ్యపరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన వెంట సేవలాల్ సేన మండల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి లోయలో పడిపోయిన బైక్

ఇల్లెందు రూరల్, జూన్ 8 - ప్రభాతవార్త: ఇల్లెందు మండలంలోని నెహ్రూనగర్ శివారులో ఏపీ 20 ఏఏ 4891 హీరోహోండా స్కూటర్ నుంచి అదుపుతప్పి పడిపోయిన వ్యక్తి. నెహ్రూనగర్‌లోని కొంత మంది వ్యక్తులు మానవత్వం చాటుకొని వెంటనే సంఘటన జరిగిన స్థలానికి చేరుకొని 108 ఫోన్ చేసి వ్యక్తిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆ వ్యక్తికి ఇల్లెందులోని సర్టిఫికెట్స్ వాసిగా గుర్తించారు.




## రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తల మృతి

ఇల్లెందు, ప్రభాతవార్త :



ఇల్లెందు - ఖమ్మం ప్రధాన రహదారిలోని గౌతమబుద్ధ ఐటీఐ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతి చెందారు. ఇల్లెందు మండలం లలితాపురం గ్రామానికి చెందిన నడికొండ సుబ్బారావు ఆయన భార్య నడికొండ లలితమ్మలు ద్విచక్ర వాహనంపై ఇల్లెందు ఆస్పత్రికి వెళ్తున్నారు. అదే సమయంలో ఇల్లెందు వైపు నుంచి ఖమ్మం వైపు వెళ్లే కంటైనర్ లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నడికొండ సుబ్బారావు అక్కడికక్కడే మృతి చెందగా, భార్య లలితమ్మను స్థానికులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రమాద ప్రాంతానికి వెంటనే పోలీసులు చేరుకొని రోడ్డుపై ఉన్న మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా ఊరురా చెరువుల పండుగ

టేకులపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ దశాద్ధి ఉత్స వాల్లో భాగంగా టేకులపల్లి మండలంలోని బోమ్మనపల్లి, గ్రామంతో పాటు పలు గ్రామాలల్లో నిర్వహించిన ఊరురా చెరువుల పండుగ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహిం చారు. గొల్లపల్లి గ్రామంలోని సాయమ్మ చెరువు వద్ద జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశేట్టి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఈ సందర్భంగా గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. చెరువుల పండుగలో భాగంగా చెరువుగట్టు మీద ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ రాష్టం వచ్చాక మీషన్ కాకతీయ ద్వారా చెరువుల పునర్నిర్మాణం చేసుకున్నామని అన్నారు. చేపలను కూడా ప్రభుత్వం ఉచితంగా అందజేసి మత్స్యకారులను అందుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ఎంపీటిసిలు, వివిధ శాఖ అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ బియ్యం పట్టివేత

టేకులపల్లి, ప్రభాతవార్త: టేకులపల్లి మండలంలో అక్రమంగా రవాణా చేస్తున్న రేషన్ బియ్యాన్ని బోడులో పట్టుకున్న సంఘటన గురువారం జరిగింది. బోడు ఎస్సై రంజీత్ కుమార్ కథనం ప్రకారం గుండాల వైపు నుండి టేకులపల్లి వైపు వస్తున్న వాహనాన్ని తనిఖీ చేయగా రేషన్ బియ్యం ఉన్నట్లు తెలిపారు. వాహనంలో ఉన్న 35క్వింటాల బియ్యాన్ని స్వాదినం పర్చుకొని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు బోడు పోలీసులు తెలిపారు.

# దమ్మపేటలో జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు



## కోర్టు అభివృద్ధి పనులకు ఎంఎల్ఏ మెచ్చా శ్రీకారం

దమ్మపేటరూరల్,జూన్ 8 ప్రభాతవార్త : స్థానిక ప్రజల అవసరాలను గుర్తెరిగి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా మాట్లాడి ఎట్టకేలకు మండల కేంద్రానికి జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టును మంజూరు చేయించడంలో అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు విజయం సాధించారు. ఈ మేరకు గురువారం స్థానిక మల్లారం రోడ్‌లో నిరుపయోగంగా ఉంటున్న యస్సీ బాలుర వసతి గృహం ప్రాంగణాన్నికోర్టు కు ఉపయోగించుకోవచ్చునని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఇచ్చిన ఆదేశానుసారం స్థానిక ఎంఎల్ఏ కొబ్బరికాయలు కొట్టి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గతంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖర ప్రసాద్ సారధ్యంలో ఆనాడు స్థానిక సత్తుపల్లి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మందలపు రాజేంద్రప్రసాద్ తో సహ స్థానిక ప్రజా ప్రతినిధులు దమ్మపేట లో జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టును ఏర్పాటు చేయాలని హైకోర్టు వారికి, ముఖ్యమంత్రి కి ఎంఎల్ఏ సారధ్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సత్తుపల్లి కోర్టు పరిదిలో ఉన్న అశ్వారావుపేట, దమ్మపేట మండలాల కు చెందిన కోర్టుకేసులు షుమారుగా 1600లకు పైగా ఉన్నాయి. వీటిని రెవిన్యూ జిల్లాల బైఫరకేషన్ తర్వాత న్యాయ శాఖలో కూడా మార్పులు జరగడంతో కొత్తగూడెం జిల్లాకు ప్రధాన న్యాయమూర్తిని కేటాయిస్తూ జెహెచ్‌యం కోర్టులు ఏర్పాటు చేశారు. దీంతో దమ్మపేట,అశ్వారావుపేట రెండు మండలాలకు చెందిన కోర్టు కేసులు కొత్తగూడెం జిల్లా న్యాయమూర్తి పరిధిలోకి వెళ్ళాయి. గతంలో ఇవి సత్తుపల్లి కోర్టు పరిదిలో ఉంటే ఈ రెండు మండలాల ప్రజలకు నిత్యం బస్ సౌకర్యంతో పాటుగా అతి తక్కువ దూరంలో అందుబాటులో ఉండేది. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేవు. కానీ వీటిని కొత్తగూడెం కోర్టు పరిదిలోకి ఎప్పుడైతే మార్పులు చేశారో నాటి నుండి ప్రజలకు అనేక ఇబ్బందులు తలెత్తాయి. కారణం ఏమంటే కొత్తగూడెం వెళ్ళడానికి ఈ రెండు మండలాలనుండి బస్ సౌకర్యం సక్రమంగా లేదు. దానితో పాటుగా దాదాపుగా 150 కిలోమీటర్ల దూరం. ఇక్కడి వారంతా గిరిజన గ్రామాల ప్రజలు కావడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు తనకున్న రాజకీయ చొరవతో సత్తుపల్లి బార్ అసోసియేషన్ సలహాతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. ప్రస్తుతానికి ఇల్లందులో ఉన్న అడిషనల్ కోర్టుని ఇక్కడ కోర్టు భవనాల పనులు పూర్తికాగానే ఎంఎల్ఏ ద్వారా ఇక్కడికి తీసుకువచ్చే విధంగా కృషిచేయడం జరుగుతుంది.

**హాస్టల్ భవనాన్ని కోర్టు సముదాయంగా మార్చాలంటే :.**

నాడు విద్యార్ధులకు అవసరమైన హాస్టల్‌ను యస్సీ కార్పొరేషన్ నుండి ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టింది. విశాలమైన గదులు, బోరు వసతి, మురుగదొడ్లు, విశాల ప్రాంగణం, చుట్టూ ప్రహరీ ,అన్నింటికీ మించిన ప్రశాంత వాతావరణం ఉండటంతో నాడు జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖర్ ప్రసాద్ దృష్టికి స్థానిక ప్రజా ప్రతినిధులు జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ వెంకటేశ్వరరావు, యంపిపి సోయం ప్రసాద్, వైస్ యంపిపి దారా మల్లిఖార్జునరావు,ఉపసర్పంచ్ దారా యుగంధర్ లు కలిసి తీసుకువెళ్ళారు. దాంతో పరిశీలించిన ఆయన కోర్టు భవనాలకు సానుకూలంగా ఉంటుందని కితాబు ఇచ్చారు. దీనిని ఎంఎల్ఏ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి ఎట్టకేలకు మంజూరు చేయించారు. దీని మరమ్మతులకు కావాలసిన నిధులు మొత్తం దాదాపుగా 20 లక్షల వరకు కావొచ్చునని అధికారులు పిఆర్ ఎఇ శ్రీధర్ అంచనా వేసినట్లు తెలుస్తుంది. దీనిని జడ్‌పి నిధులనుండి 5 లక్షలు కేటాయిస్తున్న జడ్‌పిటిసి పైడి తెలిపారు. అదేవిధంగా మండల పరిషత్ నిధులనుండి 5 లక్షలు కేటాయిస్తున్నట్లు వైస్‌యంపిపి దారా మల్లిఖార్జునరావు తెలిపారు. దీంతో ప్రస్తుత పనులు చకచక జరుగుతాయని నేటటి నుండి పనులు ప్రారంభం కానున్నట్లు ఎంఎల్ఏ తెలిపారు. ఇందుకు జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు,స్థానిక గ్రామస్థులు, న్యాయవాదులు, వార్డుమెంబర్లు, మీడియా అందరూ హర్షం వ్యక్తం చేశారు.

**ఎంఎల్ఏ ను సత్కరించిన న్యాయవాదులు :.**

ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనిచేస్తున్న ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావుని, ప్రజా ప్రతినిధులను న్యాయవాదులు శాలువాతో సత్కరించారు. ఇంత త్వరగా కోర్టును ప్రజలకు అందుబాటులోకి తేవడం పట్ల హర్షద్వానాలు వ్యక్త పరిచారు. న్యాయవాదులు సత్తుపల్లి బార్అసోసియేషన్ అధ్యక్షులు, ప్రభుత్వ న్యాయవాది పాలపాటి శ్రీనివాసరావు , కార్యదర్శి బొర్రా వెంకటరావు,మాజీ ప్రెసిడెంట్ మందలపు రాజేంద్ర ప్రసాద్,యన్ ,విజయ్ కుమార్, గొందిమురళీ, గొంది సంధ్యారాణీ,గోష మారేశ్వరరావు,ఉన్నారు. స్థానికులు పామాయిల్ డైరెక్టర్ కొయ్యల అమృతరావు, పోతినేని శ్రీరామ వెంకటరావు, పగడాల రాంబాబు, పందూరి వీరబాబు,దారా రమేష్, జ్యోతి, చిట్టెమ్మ, యార్లగడ్డ బాబు,పానుగంటి చిట్టిబాబు, పసుమర్తి కృష్ణారావు, శ్రీరాముల సత్యనారాయణాచారి, తదితరులు ఉన్నారు.

## తొట్టిపంపులో చెరువుల పండుగ



దమ్మపేటరూరల్,జూన్ 8 ప్రభాతవార్త : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలో లోని తొట్టిపంపు పంచాయితీ లో అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, ఐసిడియస్ దమ్మపేట ప్రాజెక్టు అధికారిణి జ్యోతి గురువారం పాల్గొన్నారు. చెరువుల పండుగ సందర్భంగా మహిళలతో కలిసి బతుకమ్మ, మైసమ్మ, భోణాలు వండుగను తలపించేలా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని ముత్యాలమ్మ గుడి నుండి చెరువుకట్ట వరకు జాతరగా ,డప్పు వాయిద్యాలతో కోలాటాలతో సంబరంగా ర్యాలీ చేశారు. చెరువు వద్దకు చేరుకొని బతుకమ్మ పాటలతో ఆడారు, చేరువుల పాటలు పాడారు. అనంతరం ముఖ్యమంత్రి చేసిన చెరువుల అభివృద్ధి గురించి ఎంఎల్ఏ స్థానిక ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో యంపిటిసి, సర్పంచ్ లు,వార్డు సభ్యులు,అంగన్‌వాడీ లు, ఆశా వర్కర్లు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ



దమ్మపేట, జూన్ 8 ప్రభాతవార్త: మండల కేంద్రం దమ్మపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పిహెచ్‌సి ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో మండలంలోని గణేష్‌పాడు గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ మణిదీప్, డాక్టర్ శృతిలు మాట్లాడుతూ విదిగా ప్రతీ ఒక్కరూ హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. హెచ్ఐవి,ఎయిడ్స్ అంటు వ్యాధులు కాదని అంటించుకునే వ్యాధులని కావున ప్రతీ ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట, జూన్ 8 ప్రభాతవార్త: శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు గురువారం మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అల్లిపల్లి గ్రామంలో బొడ్డాయి ప్రతిష్ఠ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా ప్రత్యేక పూజా లు నిర్వహించారు. మల్లారంలోని దారా సూర్యచంద్రం కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. పట్వారిగూడెంలో చెలికాని ఆదెమ్మ ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించారు. జగ్గారంలో మడివి వారి వివాహ వేడుకలో పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. అంకంపాలెంలో కూరం వారి వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. కొమ్ముగూడెంలో బుద్దల వారి ఓణీల వేడుకలో పాల్గొని చిన్నారిని మెచ్చా ఆశీర్వదించారు.

# అశ్వారావుపేట వార్త



## ప్రజా గర్జన సభను జయప్రదం చేయండి



దమ్మపేట ఏజెన్సీ, జూన్ 8, ప్రభాతవార్త: ఈనెల 11న కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో తలపెట్టిన సీపీఐ ప్రజా గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని దమ్మపేట మండల మహిళా సమాఖ్య గురువారం పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సీపీఐ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజా గర్జనను నిర్వహిస్తున్నామని, ప్రజా సమస్యల పోరాటానికై తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు తుపాకుల శాంతి, జాన్‌బీ, నక్కా నాగమణి, రాధిక, నిర్మల, మాణిక్యం మహిళా సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూమి ఉన్న ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మించి ఇవ్వాలి

దమ్మపేట ఏజెన్సీ,జూన్ 8, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మీ పథకం ద్వారా సొంత ఇండ్ల స్థలం ఉన్న వారికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గురువారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్ల స్థలాలులేని వారికి ఇండ్ల స్థలాలు ప్రభుత్వం కేటాయించి ప్రభుత్వమే గృహలక్ష్మీ పథకం ద్వారా పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. అదే విధంగా దమ్మపేట మండలంలోని మీడియా మిత్రులకు ఇండ్ల స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేతి వృత్తి దారులకు ప్రభుత్వం అందజేస్తున్న రూ. 1 పథకం ఎటువంటి నిబంధనలు లేకుండా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా లక్ష్మీ నారాయణ, పిల్లి నాయుడు , కొలికిపోగు శ్రీనివారావు, బోగ్యం నర్సింహారావు, కొప్పుల శ్రీనివాసరావు, రావుల శోభన్‌బాబు, పెనుబల్లి నన్నారావు, మోరంపూడి కేశవరావు, లింగారెడ్డి శివశంకర్, దుర్గ, పిట్టల పోలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఏర్పాటు చేసే భవనంలో సన్నాహక సమావేశం



దమ్మపేట, జూన్ 8 ప్రభాతవార్త: మండల కేంద్రం దమ్మపేటలోని అప్పారావుపేట రోడ్డులో నిరుపయోగంగా ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహ భవనంలో కోర్టు ఏర్పాటుకు అనుమతులు ఇస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ భవనంలో గురువారం అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, సత్తుపల్లి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ, న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు కలిసి సన్నాహక సమావేశం సమావేశం ఏర్పాటు చేశారు. భవనాన్ని పూర్తిగా కోర్టు ఏర్పాటుకు అనువుగా ఉండే విధంగా కొన్ని మార్పులు చేయాల్సి ఉందని వాటికి నిధులు కావల్సి ఉందని అన్నారు. కాగా జెడ్పీ, ఎంపిపి నిధుల నుండి చేరో రూ.5లక్షల చొప్పున రూ.10లక్షలు నిధులు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి శ్రీనివాసరావు, సెక్రటరీ బి వెంకట్రావు, జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, రావు జోగేశ్వరరావు, న్యాయవాదులు రాజేంద్రప్రసాద్, మురళీ మోహన్, గొంది సధ్యా రాణి, నల్లగట్ల విజయ్‌కుమార్, బూసా మారేశ్వరావు, సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరావు, ఉప సర్పంచ్ దారా యుగంధర్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## -కట్టల వద్ద ప్రజల సందడి

### -ఉత్సాహంగా జరిగిన చెరువుల సంబరాలు



**కారేపల్లి, ప్రబాతవార్త, జూన్ 8**

సింగరేణి మండలంలో గురువారం చెరువు పండుగ కట్ట మైసమ్మ పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామాల్లో ప్రజలు ఇళ్ల ముందు ముగ్గులు వేసి బోనాలు ఎత్తుకుని కట్టమైసమ్మతల్లికి సమర్పించి వేడుకలు నిర్వహించారు. మండల పరిధిలోని గేటుకారేపల్లి గ్రామ సమీపంలోని పెద్ద చెరువు కట్ట వద్ద అత్యంత ఉత్సాహంగా మహిళలు,గ్రామస్తులు



పాల్గొని వేడుకలు నిర్వహించారు మహిళలు బోనాలతో ఊరేగింపు జరిపి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. సర్పంచ్ కల్పన, కార్యదర్శి కిష్ణవేణిలతో పాటు పంచాయతీ సబ్యులు, మహిళలు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం చెరువు కట్ట వద్ద సహపంక్తి భోజనాలు నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని మాదారం గ్రామ పెద్ద చెరువు వద్ద సర్పంచ్ నరేష్‌నాయక్, కార్యదర్శి నరేష్, ఎంపిటిసి రూపా నాగేశ్వరరావుల పర్యవేక్షణలో గంగమ్మతల్లి గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారికి బోనాలు సమర్పించారు కాగా తొడిదల గూడెం పెద్ద చెరువు వద్ద బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో చెరువుల పండుగను నిర్వహించారు అధికారులు ప్రజాప్రతినిధులు కట్ల మైసమ్మ వద్ద భోజనాలు చేసారు. ఈ కార్యక్రమాలలో గేటు కారేపల్లి సర్పంచ్ భూక్యా కల్పన, స్పెషల అధికారి ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ నరేందర్, పంచాయతీ కార్యదర్శులు కిష్ణవేణి, అనురాధ, వెంకటసింగ్, అంగన్వాడీ టీచర్లు ఆశావర్కర్లు, సాయిన్ని తిరుపతయ్య, గుడిపూడి నరసయ్య, భూకా ్య విజయ్, నాగరాజు, వీరభద్రం, సాయిన్ని తిరుపతిరావు, తాళ్లూరి అప్పారావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల ప్రజలకు కంటి వెలుగు ప్రయోజనం



**కారేపల్లి, ప్రబాతవార్త, జూన్ 8**

అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, గ్రామసర ్పంచ్ బానోతు కుమార్ అన్నారు సింగరేణి మండలం తొడిదల గూడెంలో గురువారం క ంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం సిఎం కెసిఆర్ అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విదంగా సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు,రైతుభీమా వంటి పథకాలను అమలుచేస్తూ రైతులకు ఎకరాకు పదివేల ఆర్దిక సాయం అందజేసిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు 18 సంవత్స రాలు నిండిన ప్రతి ఒక్కరు కంటివెలుగును సది ్వనియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరక్టర్ మర్స కట్ల రోశయ్య, గ్రామ కార్యదర్శి ఎఎన్‌ఎం ధనలక్ష్మీ, కంటి వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**వైరా,జూన్08,ప్రభాతవార్త:**

లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా వారి ఆధ్వర్యంలో గురువారం పుట్టినరోజు జరుపుకున్న లయన్ డాక్టర్ భాస్కర్‌రావు వారు పుట్టినరోజు పురస్కరించుకొని వైరా రింగు రోడ్డు డాక్టర్ భాస్కర్‌రావు, లావణ్య హాస్పిటల్ నందు, డిస్ట్రిక్ట్ డిసిసిబి బ్యాంకు నందు రోహిణికార్తె సందర్భంగా ప్రజలకు ఉచితంగా మీల్స్ ఆన్ వీల్స్‌లో భాగంగా మజ్జిగ ప్యాకెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ చింతోజు నాగేశ్వరరావు, రాయపూడి వెంకటేస్, చింతలపూడి వెంకటేశ్వరరావు, డాక్టర్ దారెల్లి హరిత, డెంటల్ హాస్పిటల్ మోత్కూరి అనిత, మేనేజర్ ఎండి.షబేనా, అసిస్టెంట్ మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా కంటి ఆపరేషన్లు



**వైరా,జూన్08,ప్రభాతవార్త:**

వైరా లయన్ కంటి ఐ హాస్పిటల్స్ నందు ఉచితంగా ఆరుగురు పేషెంట్స్‌కు లయన్ ఐ కంటి హాస్పిటల్ చైర్మన్ ఫాస్ట్ జిల్లా గవర్నర్ కాపా మురళీకృష్ణ చొరవతో కంటి ఆపరేషన్స్ నిర్వహించారు. తుమ్మా శ్రీనివాసరావు చెరువుమాదారం జుజ్జునూరి దుర్గమ్మ రామన్నపాలెం గడసందుల దర్గయ్య పల్లిపాడు షేక్ నాభిసాహెబ్ వెంకటాపురం ఆవులూరి కోటమ్మ నారాయణపురం, సురోజు సుజాత ఖమ్మంలకు ఆపరేషన్స్‌లను నిర్వహించారు. వీరికి కంటి హాస్పిటల్ నిర్వాహకులు వుంద్రు శ్యామ్‌బాబు పరీక్షలు నిర్వహించారు. కంటి ఆపరేషన్స్‌ను డాక్టర్ శ్రీధర్‌గౌడ్ నిర్వహించారు. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి ఆరుగురికి ఆపరేషన్స్ చేయడం పట్ల లయన్స్‌క్లబ్ సభ్యులు గ్రేట్ విజన్ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## కంటి వెలుగు విజయవంతం



**వైరారూరల్,జూన్08,ౖభాతవార్త:**

వైరా మండలం పుణ్యపురం గ్రామంలో 15 రోజులుగా నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం అయిందని ఆప్తాలమిస్ట్ డాక్టర్ వుంద్రు శ్యామ్‌బాబు తెలిపారు. దాదాపు 300 మందికి పైగా వృద్ధులకు మహిళలు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలను పుణ్యపురంలో అందించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మక తీసుకున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం వైరా మండలాల్లోని రూరల్ గ్రామాల్లో గ్రామ సర్పంచ్‌ల స్థానిక పంచాయిా సెక్రటరీలు సిబ్బంది సహకారంతో విజయవంతమైందని వుంద్రు శ్యామ్‌బాబు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం నిర్వహించినందుకు పుణ్యపురం గ్రామ సెక్రటరీని పల్లె దవాఖానా వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు ఘనంగా సన్మానించారు.

## ఆలయానికి నిధులు కేటాయించండి

**కారేపల్లి, ప్రబాతవార్త, జూన్ 8**

కారేపల్లి సంత ఆవరణలో ఉన్న వెంకటేశ్వరస్వామి వారి ఆలయానికి నిధులు కేటాయించాలని కోరుతూ గురువారం సంత చైర్మన్ అడ్డగోడ అయిలయ్య,శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్‌కు వినతిపత్రం అందజేసారు. ఆలయానికి ప్రహరీగోడ, గేట్లు ఏర్పాటుచేసేందుకు నిధులు కేటాయించాలని తెలిపారు. ఎన్నో సంవత్స రాలుగా ఈ ప్రాంతంలో విశేష ఆదరణ చూరగొన్న ఆలయానికి మౌలిక సదుపాయాల కల్పనలో వెనుకబడి ఉందన్నారు నిధుల కేటాయింపుకు ఎంఎల్‌ఏ సానుకూలంగా




## మంత్రులతో కలిసి నూతన దంపతులను ఆశీర్వదించిన మదన్‌లాల్



**వైరా,జూన్08,ప్రభాతవార్త:**

సూర్యాపేటలో జరిగిన ఖమ్మం డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం మనువరాలు వివాహ వేడుకల్లో మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో కొత్తా వెంకటేశ్వరరావు, కిలారి కిరణ్‌కుమార్, దొంతెబోయిన గోపియాదవ్ తదితరులు ఉన్నారు.

## సుంకర శ్రీహర్షకు పలువురు నివాళి



**వైరా,జూన్08,ప్రభాతవార్త:**

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ పెద్ద కుమారుడు సుంకర శ్రీహర్షం(29) బుధవారం అర్ధరాత్రి గుండెపోటుతో మరణించారు. శ్రీహర్ష మరణించిన విషయం తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, బండి రమేష్, వై.విక్రమ్, పొన్నం వెంకటేశ్వరరావుతో పాటు పలువురు వైరా మండలం కొష్టాల వెళ్లి సుంకర శ్రీహర్ష భౌతికఖాయం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సుంకర సుధాకర్‌ను పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో సర్పంచ్ మంచాల జయరాజు, తాళ్ళపల్లి కృష్ణ, బండారు రమేష్, పారుపల్లి ఝాన్సి, పారుపల్లి క్రిష్ణారావు, ఎస్.నవీన్‌రెడ్డి, ఖమ్మం టూటౌన్, వైరా, కొణిజర్ల, ఏన్కూరు మండల కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్, బొంతు సమత, తోట నాగేశ్వరరావు, చెరుకుపల్లి కుటుంబరావు, బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, ఫనితి సైదులు, దార్న రాజశేఖర్, మధు విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు, సంక్రాంతి రవి, మధిర ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పాగి బాలస్వామి, విలేకరులు షేక్ నాగుల్‌మీరా, మేడా సూర్యప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, పులి కృష్ణార్జున్‌రావు, నవ తెలంగాణ సిబ్బంది తాల్లూరి నాగేశ్వరరావు, గుమ్మడి నర్సయ్య, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



స్పందించినట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో అజ్మీర వీరన్న, పప్పుల నిర్మిల, వాంకుడోతు నరేష్, జూపల్లి రాము, శ్రీను, పాల్గొన్నారు

# గ్రీన్ ఫీల్డ్ హైవేకి ఇచ్చిన చెరువులను తనిఖీ చేయండి

## కింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చిన ఐబీ సీఈ వార్తకు స్పందన

సత్తుపల్లి, జూన్ 8, ప్రభాతవార్త:

ఖమ్మం టూ దేవరపల్లి వరకు నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) చే నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డు పనులక నీటి పారుదలశాఖ అనుమతులిచ్చినా చెరువుల స్థితి గతులను తనిఖీలు చేసి రిపోర్టు ఇవ్వాల్సిందిగా జిల్లాలోని ఐబి శాఖ కింది స్థాయి సిబ్బందిని ఖమ్మం నీటి పారుదలశాఖ చీఫ్ ఇంజజనీర్ గుగులోతు శంకర్ నాయక్ ఆదేశించారు. నీటి పారుదలశాఖ (ఐబి) కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాల్లోని పలు గ్రామాలలోని పొలాల మీదుగా దాదాపు 56 కి.మీటర్ల దూరం గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పనులకు కావాల్సిన గ్రావెల్ మట్టిని 16 చెరువులలో 6 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని ఐబి నిబంధనల ప్రకారం తీసుకోవాలని అనుమతులిచ్చి వున్నారు. కానీ గుత్తేదారు నిబంధనలకు విరుద్ధంగా చెరువులనులోతుగా తవ్వి గోతుల మయం చేస్తూ నిబంధనలను






గాలికి వదిలి " చెరువులను మింగేస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే " అనే శీర్షికతో వార్త దినపత్రికలో గురువారం ప్రచురితమైనది విధితమే. వార్తకు స్పందించిన నీటిపారుదలశాఖ చీఫ్ ఇంజీనీర్ శంకర్ నాయక్ గురువారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ తమ శాఖ నుంచి గ్రీన్ పీల్డ్ హైవే రోడ్డుకు మట్టి తీసుకోవడానికి 16 చెరువులు అనుమతిలిచ్చామని, 16 నిబంధనల ప్రకారం చెరువులలో గుత్తేదారు మట్టిని తీయాలని, నిబంధనలను అతిక్రమిస్తే అనుమతులు రద్దు చేస్తామని సీఈ తెలిపారు. వార్తలో వచ్చిన కథనం ప్రకారం నీటి పారుదల శాఖ ఎస్‌డి, డీఈ, ఏఈలకు చెరువులు తనిఖీ చేసి రిపోర్టు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినట్లు సీఈ శంకర్ నాయక్ చెప్పారు.

**రైతులకు నాణ్యమైన ఆహారాన్ని అందించండి : సీఈ**

రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం చెరువుల పండుగ సందర్భంగా ప్రభుత్వ ఆదేశానుసారం చెరువు కట్టల వద్ద రైతులకు, వివిధ వర్గాల ప్రజలకు గురువారం రాత్రి అందిస్తున్న ఆహారాన్ని నాణ్యమైనదిగా వడ్డించాలని, అధికారులను, ప్రజా త్రినిధులకు ఐబి సీఈ గుగులోతు శంకర్ నాయక్ సూచించారు. గురువారం జిల్లాలో పలు చెరువులను, ఆయా ప్రదేశాలలో జరుగుతున్న వంటలను సీఈ పరిశీలించి వంట మనుషులకు, అధికారులకు మంచి ఆహార పదార్థాలు వడ్డించాలని తెలిపారు. జిల్లాలో వైరా పెద్ద చెరువు, ఖమ్మం లకారం చెరువు, పాలేరు చెరువులను అక్కడ జరుగుతున్న వంట, వార్పులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ట్యాంక్ బండ్ పై లైటింగ్, వైరా చెరువుపై సోలార్ లైటింగ్‌ను శాశ్వతంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువుల వద్దకు బతుకమ్మలతో, మరియు నృత్య ప్రదర్శనతో మహిళలు, రైతులు ఆనందోత్సవాలతోవస్తుంటారని, వారికి ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా అదికారులు జాత్రగ్గగా ఏర్పాట్లు చేయాలని సీఈ శంకర్ నాయక్ సూచించారు.




## కల్లూరులో ఘనంగా చెరువుల పండుగ



కల్లూరు, జూన్ 08 ప్రభాతవార్త

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం కల్లూరు మండలంలో చెరువుల పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామాలన్నీ పండుగ శోభను సంతరించుకున్నాయి. అన్ని గ్రామాలలో మహిళలు బోనాలతో, ఆటపాటలతో ఆయా చెరువుల ప్రాంగణాలు సందడిగా మారాయి. కల్లూరు జాతీయ రహదారిపై ముఖ్య అతిథులుగా ఎంపి నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు ట్రాక్టర్‌పై డ్రైవింగ్ చేస్తూ కల్లూరు గ్రామ పంచాయితీ నుంచి పెద్ద చెరువు కట్ట వరకు భారీ ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో పంటలు పుష్కలంగా పండుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, సర్పంచ్ లక్కినేని నీరజా రఘు, రైతు సమన్వయ సమితి సభ్యులు డాక్టర్ లక్కినేని రఘు, ఎన్ఎస్‌పి అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మలను నిమజ్జనం చేసి, సహపంక్తి భోజనాలు చేశారు.

# ఘనంగా శ్రీ ఆంజనేయ,ముత్యాలమ్మ విగ్రహాల ప్రతిష్టోత్సవం

సత్తుపల్లి, జూన్ 8, ప్రభాతవార్త:

సత్తుపల్లి మండలం, నారాయణపురం గ్రామంలో శ్రీ అభయాంజనేయ మరియు శ్రీ ముత్యాలమ్మ అమ్మవార్ల విగ్రహాలు బొడ్రాయి ప్రతిష్టామహోత్సవాలు గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమనికి హెటిరో డ్రగ్ అధినేత, సాయి స్ఫూర్తి రింజనీరింగ్ కళాశాల చైర్మన్; రాజ్య సభ సభ్యులు డాక్టర్ బండి సార్థ సారథిరెడ్డి, మరో రాజ్య సభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆయన సతీమణి మహాలక్ష్మిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. వీరికి గ్రామ సర్పంచ్ దేశిరెడ్డి రంగారెడ్డి, సొసైటీ అధ్యక్షులు మందపాటి వెంకటరెడ్డి, మాజీ ఆత్మ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో మేళ తాళాలతో ఘనంగా స్వాగతం పలికారు.





గ్రామంలో దాదాపు 20 అడుగుల భారీ ఆంజనేయ స్వామి విగ్రహం, బొడ్రాయి, హోమ గుండాన్ని ప్రముఖులు సందర్శించగా, వేద పండితులు గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామంలో విగ్రహ ప్రతిష్టోత్సవం వేద మంత్రాల మధ్య గ్రామస్థుల సమక్షంలో నిర్వహించగా, గ్రామమంతా ఆధ్యాత్మికతతో కళకళలాడింది. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు తుమ్మూరు కృష్ణారెడ్డి,. జెడ్పిటీసీ కె. రామారావు, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, ఎస్ఎస్ పాలెం సర్పంచ్, ఉప సర్పంచ్ తుమ్మూరు సరస్వతి దామోదర్‌రడ్డి, కాలినేని వెంకటేశ్వరావు, గ్రామ ప్రముఖులు తదితరులు పెద్ద ఎత్తున హాజరైనారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మట్టా



కల్లూరు, జూన్ 08 ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ మండల పరిధిలోని కప్పలబంధం గ్రామానికి చెందిన ఎక్కిరాల వివాహ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు ప్రసన్నకుమార్- సంధ్యారాణిలను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నున్నా రామకృష్ణ, గాదె చెన్నకేశవరావు, దొడ్డా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్,టీడీపీకి 100 కుటుంబాలు రాజీనామా

కామేపల్లి, జూన్ 8 ప్రభాతవార్త:

కామేపల్లి, కొత్రతండాకు చెందిన 100కుటుంబాలు బీఆర్ఎస్, టీడీపీ, సీపీఐకి మూకుమ్మడిగా గురువారంరాజీనామా చేశారు. తామంతా డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో పొంగులేటి శ్రీనన్న బాటలో ప్రయాణం చేయడానికి సిద్దంగా ఉన్నామని, కోరం కనకయ్య గెలుపు కొరకు కృషి చేస్తామని, మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిపించుకుని కామేపల్లి మండలాన్ని అభివృద్ది పరచుకుంటామని రాజీనామా చేసిన నేతలు పేర్కొన్నారు. పార్టీ, ప్రజాప్రతినిధులు అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా రాజీనామా చేసిన బీఆర్ఎస్ నాయకులు, గొర్రెల సంఘం అధ్యక్షులు ముత్తబోయిన రామ్మూర్తి యాదవ్, గుగ్గిళ్ళ రవి, దాసరి సైదులు, అమరబోయిన గురవయ్య, సాతునూరి నాగయ్య, గంటా సాంబయ్య, ఎస్‌కె షబీర్, పొంగులేటి శ్రీనన్నపై నమ్మకంతో, మల్లిబాబు యాదవ్ నాయకత్వాన రాజీనామా చేస్తున్నట్లుగా టీడీపీ నాయకులు, సీపీఐ నాయకులు అజ్మీర పాప్యానాయక్, అజ్మీర శంకర్, అజ్మీర మంగీలాల్, కేసగాని నాగయ్యలు పేర్కొన్నారు. అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ మండలంలో ఇంకా కొన్ని వందల కుటుంబాలు రాజీనామా చేయనున్నట్లు, వారంతా పొంగులేటిబాటలోనడవడానికిసిద్దంగా ఉన్నారన్నారు.

# గంగమ్మతల్లికి పూజలు చేసిన ఎంపీలు, ఎమ్మెల్యే

## ప్రత్యామ్నాయ కాలువుకు ఎన్టీఆర్ కాలువగా నామకరణ

సత్తుపల్లి, జూన్ 8, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది



ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఊరూర చెరువుల పండుగ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి పట్టణశివారులో ఉన్న వేశ్యకాంతల చెరువు వద్ద ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మరియు రాజ్య సభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి, వద్దిరాజు రవి చంద్రలు కట్ట మైసమ్మ, గంగమ్మ తల్లులకు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సత్తుపల్లి నుండి వేంసూరు మండలంలోని చెరువులకు బేతుపల్లి ప్రత్యామ్నాయ కాలువ ద్వారా నీరు అందిస్తున్న ఈ కాలువకు ఎన్టీఆర్ కాలువగా నామకరణం చేస్తూ శిలా ఫలకాన్ని ఎంపీలు బండి పార్థసారథిరెడ్డి, వద్దిరాజు రవి చంద్ర, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు ఆవిష్కరించారు. ఇటీవల నీటి పారుదలశాఖలో బెస్ట్ ఇంజనీర్‌గా ఎంపికైన ఐబి ఇఇ శ్రీనివాసరెడ్డిని ఈ సందర్భంగా ఎంపీలు, ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు,



మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, మున్సిపల్ కమిషనర్ కె. సుజాత, ఐబి ఇఇ శ్రీనివాసరెడ్డి, ఏఇ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, గ్రాండ్ మౌలాలి, షేక్. చాంద్ పాషా, పట్టణ అధ్యక్ష; కార్యదర్శులు ఎస్‌కె రఫి, మల్లూరు అంకం రాజు, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, జెడ్పిటీసీ కె. రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఊరూర చెరువుల పండగ సంబరాలు

**-కోలాటాలు, బతుకమ్మలతో ఊరేగింపులు**

**-బతకమ్మల వద్ద ఆటలాడిన ఎమ్మెల్యే కందాళ**

*నేలకొండపల్లి, జూన్ 8 (ప్రభాతవార్త):*

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఊరూర చెరువుల పండుగను పురస్కరించుకుని గురువారం రాత్రి నేలకొండపల్లి మండలంలోని వివిద గ్రామాలలో చెరువుల పండుగ సంబరాలను ఘన ంగా నిర్వహించారు. నేలకొండపల్లి నందు వలలతో మత్స్యకారులు, బతకమ్మలతో మహిళలు కోలాటాలు, డప్పులతో, డిజె సౌండ్ బాక్స్‌ల పాటలతో ఉత్సాహంగా పెద్దఎత్తున కట్టలమ్మ చెరువు వరకు ఊరేగింపు నిర్వహించారు. ఆతర్వాత కట్టలమ్మ చెరువువద్ద బతకమ్మల నుంచి ఆటపాటలతో ఆడారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపిటిసి మెంబర్‌లు బొడ్డు బొందయ్య, శీలం వెంకటలక్ష్మీ, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గోలును రవి, మండల బిఆర్ఎస్ నాయకులు మైసా శంకర్, ఎండి వాజిద్, కొండా కనకప్రసాదు తదితరులు పాల్గొన్నారు. అలాగే, రాజేశ్వరపురం, బైరవునిపల్లి గ్రామాలలో జరిగిన ర్యాలీలలో పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి పాల్గొని ఆడారు. కొంత సేపు బతకమ్మను నెత్తిన ఎత్తుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. అలాగే, ముజ్జుగూడెం, అనాసాగరం, అప్పలనర్సింహాపురం, ఆరెగూడెం, చెరువుమాధారం, గువ్వలగూడెం, మంగ్రాజుపల్లి, మూటాపురం, నాచేపల్లి, సుర్దేపల్లి గ్రామాలలో కోలాట ప్రదర్శనలతో బతుకమ్మలను ఎత్తుకుని మహిళలు ఊరేగింపు నిర్వహించారు. ఆయా గ్రామాల చెరువుల వద్ద ఆటపాటలతో ఆడారు. ఈకార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌ఛైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, సిడిసి ఛైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్‌ల ఛైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కుందా శ్రీనివాసరావు, వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి మెంబర్‌లు, ప్రజలు పాల్గొన్నారు.










## రైతుల ధాన్యం బిల్లులను వెంటనే చెల్లించాలి

*నేలకొండపల్లి, జూన్ 8 (ప్రభాతవార్త):*

యాసంగిలో రైతులు సాగు చేసిన ధాన్యం బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్ చేసారు. గురువారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు స్థానిక విలేకరులతో గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వార ధాన్యం కొనుగోలు చేసి నెలలు గడుస్తున్నా నేటికి బిల్లులు చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. బిల్లుల చెల్లింపులలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. బిల్లులను రైతులకు సకాలంలో చెలించలేని ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో సంబరాలు జరపడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల బిల్లుల చెల్లింపులను జరివి, రైతుల సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల రైతు సంఘం అధ్యక్ష,కార్యదర్శులు ఇంటూరి అశోక్, రచ్చ నర్సింహరావు, నాయకులు సిరికొండ నాగేశ్వరరావు, రాసాల కనకయ్య, బలుసు హనుమంతరావు, ఎరదేశి నర్సింహరావు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కందాళ



*నేలకొండపల్లి, జూన్ 8 (ప్రభాతవార్త):*

రాజేశ్వరపురం గ్రామ ఎంపిటిసి మె ంబర్ జటంగి చంద్రమ్మ, వెంకన్న దంపతుల కుమారుడి వివాహ వేడుకలను పురస్కరించుకుని గురువారం హాజరైన పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి నూతన వధూవరులు అనీల్‌కుమార్, శ్రీలతలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గండు సతీష్, మండల బిఆర్ఎస్ నాయకులు బోసగిరి కిరణ్, దండా రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సిపిఎం నేతలు



*నేలకొండపల్లి, జూన్ 8 (ప్రభాతవార్త):*

హైదరాబాద్‌లో జరిగిన నేలకొండపల్లి పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ కుమార్తె సాయినర్మద వివాహ వేడుకలకు హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బండి రమేష్, రాష్ట్ర మహిళా నాయకురాలు బండి పద్మలు నూతన వధూవరులు సాయినర్మద, వినీత్‌లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ, అరుణకుమారి దంపతులు పాల్గొన్నారు.

## అనాసాగరం చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జేసి



*నేలకొండపల్లి, జూన్ 8 (ప్రభాతవార్త):*

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఊరూరా చెరువుల పండుగ సంబరాలను పురస్కరించుకుని గురువారం అనాసాగరం గ్రామ చెరువు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను జాయింట్ కలక్టర్ మధుసూదన్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఎంత మంది బోనాలతో వస్తారు, బతకమ్మలను ఆడించేందుకు ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయని ఆయన నేలకొండపల్లి మండల తహసీల్దార్ దార ప్రసాదును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనాసాగరం గ్రామ సర్పంచ్ పాపినేని కరుణశ్రీ, మండల ఐకేపి ఏపిఎం బి.అశోకరాణి, గ్రామ పెద్దలు పాపినేని వెంకటనారాయణ, పంచాయతీ కార్యదర్శి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 10న జరిగే సన్నాహక సమావేశంను జయప్రదం చేయండి



*నేలకొండపల్లి, జూన్ 8 (ప్రభాతవార్త):*

ఈ నెల 10వ తేదీ ఉదయం 10గంటలకు కూసుమంచిలోని యోగానందం ఫంక్షన్‌హాల్ నందు జరుపతలపెట్టిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పిల పాలేరు నియోజకవర్గం స్థాయి సన్నాహక సమావేశంను జయప్రదం చేయాలని ఎంఎస్‌పి పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ వంగూరి ఆనందరావు మాదిగ పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి లోని ఎస్సీ కాలనీ నందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశం లో వంగూరి ఆనందరావు మాదిగ మాట్లాడుతూ రానున్న వర్షాకాల పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని బిజేపి పార్టీని డిమా ండ్ చేస్తూ త్వరలో హైదరాబాద్ నగరంలో మాదిగ, మహజనులతో జరుపతలపెట్టిన భారీ బహిరంగసభను విజయవంతం చేసేందుకు ఈ సన్నాహక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ సన్నాహక సమావేశంకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరౌతారని ఆయన చెప్పారు. ఈ సన్నాహక సమావేశంకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా కోకన్వీనర్ పగిడికత్తుల ఈదయ్య, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు పొట్టపింజర బాలస్వామి, గుండెపోగు శ్రీకాంత్, సురేష్, పగిడికత్తుల సాలయ్య, రమేష్, శేఖర్, వెంకటేష్, ఉపేందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## టిటిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా హనుమంతరావు నియామకం

*నేలకొండపల్లి, జూన్ 8 (ప్రభాతవార్త):*



తెలంగాణ తెలుగుదేశం పార్టీ (టిటిడిపి) బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా బైరవునిపల్లి గ్రామంకు చెందిన నూక హనుమంతరావు నియామకమైనారు. ఈ మేరకు టిటిడిపి బిసిసెల్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి సతీష్ సూచన మేరకు టిటిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియామకం ఉత్తర్వులు గురువారం ఇక్కడికి పంపారు. టిటిడిపి బిసిసెల్ విభాగం పది పార్లమెంట్ ఉపాధ్యక్ష పదవుల నియామకంలో భాగంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నూక హనుమంతరావును ఖమ్మం పార్లమెంట్ స్థానంకు నియామకం చేసారు. తన పై ఎంతో నమ్మకంతో ఇంతటి బాధ్యతలను అప్పగించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకు, టిటిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, టిటిడిపి బిసిసెల్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి సతీష్‌లకు టిటిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు కృతజ్ఞతలను తెలిపారు. తెలుగుదేశం పార్టీకి తిరిగి పునర్వైభవం సాధించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. టిటిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నూక హనుమంతరావు నియామకం కావడం పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం ప్రకటించారు.

# ఈసారి అసెంబ్లీలో సీపీఐ అభ్యర్థులు అడుగుపెడతారు..!

- కేంద్రంలో బీజేఈప విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు
- మతం పేరుతో లౌకిక విధానాన్ని దెబ్బతీస్తున్న బీజేపీ
- ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయండి
- విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



**కొత్తగూడెం, జూన్ 8 – ప్రభాతవార్త:**

దేశాన్ని విచ్ఛిన్నకర శక్తుల నుంచి రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, అందుకే కమ్యూనిస్టు పార్టీగా తాము దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తున్నామని, బీజేపీ హటావో... దేశ్‌కి బచావో.. అన్న నినాదంతో ముందుకు వెళ్తున్నామని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక తాటిపల్లి రెసిడెన్సిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశంలో మతం పేరుతో లౌకిక విధానానిన దెబ్బతీస్తుందని, కమ్యూనిస్టు పార్టీగా ఒక్క సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో సీపీఐ ప్రజాగర్జన పేరుతో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సభను జయప్రదం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాలు, 450 మండలాల్లో విస్త్రత ప్రచారం చేయడం జరిగిందన్నారు. గాంధీని చంపిన గాడ్సే తనవాడు అని చెప్పుకునే బీజేపీ, సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను కూడా అగౌరవపర్చి ప్రస్తుతం గాంధీ నా వాడే, గాడ్సే నా వాడేనని, సర్దార్ వల్లభాయ్ పటేల్ మనవాడే అంటూ ప్రచారం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. తెలంగాణలో బీజేపీ కంటే సీపీఐ పార్టీ బలంగా ఉందని, అది జిల్లా ప్రజలందరికీ తెలుసునన్నారు. ఈ నెల 15వ తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్రమైన ఖమ్మంలో బీజేపీ నిర్వహించతలపెట్టిన బహిరంగ సభ అట్టర్ ఫెల్యూర్ కాక తప్పదని వ్యాఖ్యానించారు. ఖమనమం జిల్లాలో బీజేపీవారి ఆటలు సాగవని, ఏదో ఒక పార్టీ నుంచి ముఖ్య నాయకులను కొనుగోలు చేసుకునేందుకు కుటీల యత్నం చేయడంతో పాటు అది అలిమి కాకపోవడంతో ఈడీసీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగించి భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. ప్రజల ఆప్యాయతలతో కూడిన సభలు మాత్రమే విజయవంతమవుతాయని, సీపీఐ నిర్వహించతలపెట్టిన ప్రజాగర్జన అదే నేపధ్యంలో జరుగుతుందన్నారు. కొంతమంది చేతకాని ప్రబుద్దులు ఏసీ గదుల్లో ఉండి కమ్యూనిస్టు పార్టీలు పోరాటాలు చేయడం మర్చిపోయామని వ్యాఖ్యానించడం సరిచేయడం సరికాదని, ముఖ్యంగా పేద ప్రజల సమసనయల పరిష్కారంతో పాటు వారికి అవసరమైన అందాల్సిన సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు సీపీఐ పార్టీ పకడ్బందీగా పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ప్రరజలు అవసరమైన సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని, ఆ పార్టీ అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కూడా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అసంఘటిత, కాంట్రాక్టు కార్మికులు వివిధ పరిశ్రమల్లో, సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు, కార్మికులకు వృద్దాప్య సమయంలో అవసరమైన ఇల్లు, ఉచిత విద్య, వైద్య సౌకర్యాలు అందించాల్సిన ప్రభుత్వాలు గాలికి వదిలేశాయని ఆరోపించారు. జీవిత చరమాంకంలో అలాంటి బడుగు జీవులు సుఖంగా జీవించేందుకు వీలుగా పెన్షన్లు అందించాలని పేర్కొన్నారు. ఇల్లు నిర్మించడం సాధ్యం కాదనుకంటే లబ్దిదారులను ఎంపిక చేసి రూ.10 లక్షలు ఆర్థిక సాయం అందించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామన్నారు. గత 35 ఏళ్ల కాలంలో ఎన్నడూ లేని విధంగా ఈ నెల 11వ తేదీన కొత్తగూడెంలో జరగనున్న ప్రజాగర్జన సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. అతిథులుగా కే.నారాయణ, సయ్యద్ అజీజ్‌పాషా, పువ్వాడ నాగేశ్వరరావు, చాడ వెంకటరెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ, ప్రజాగాయకుడు గోరేటి వెంకన్న, విప్లవ సినీ గాయకులు వందేమాతరం శ్రీనివాస్‌లు పాల్గొననున్నారని అన్నారు. ఈ సమావేశంలో సాబీర్‌పాషా, గుత్తుల సత్యనారాయణ, బందెల నర్సయ్య, చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళి, వై.శ్రీనివాస్‌రెడ్డి, సలిగంటి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య తదితరులు పాల్గొన్నారు.















## యూపీఎస్సీ పరీక్షల తర్ఫీదుకై ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**



**భద్రాచలం ప్రభాతవార్త:**

2024 సంవత్సరముకు గాను, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ పరీక్షలు కోసం ఎస్‌టి, ఎస్‌సీ, బీసీ అభ్యర్థులకు హైదరాబాదులోని రాజేంద్రనగర్‌లో ఉన్న గిరిజన ఐఏఎస్ స్టడి సర్కిల్‌లో రెసిడెన్షియల్ పద్ధతిలో తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ ఇవ్వనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ క్రిస్టిన జెడ్ చంగతు ఆదేశానుసారం ఎస్టీ, ఎస్సీ, బీసీ అభ్యర్థులకు ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లో రెసిడెన్షియల్ పద్ధతిలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ కొరకు అభ్యర్థను ఆబ్జెక్టివ్ టైపు, ఆప్టిట్యూడ్ పరీక్ష ద్వారా ఎంపిక చేస్తారని, దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షికాదాయం 3 లక్షలకు మించకూడదని, అభ్యర్థులు ఆన్లైన్‌లో లాగిన్ అయి ఈనెల 9 నుంచి వచ్చేనెల 8వ తేదీ వరేకు ఆన్లైన్ ద్వారా మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఆన్లైన్ అప్లికేషన్ సూచనలు కొరకు వెబ్సైట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. మరిన్ని వివరాలకు సంప్రదించ వలసిన ఫోన్ నెంబర్ 6281766534 నెంబర్‌లో అన్ని పని దినాలలో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటలలోపు సంప్రదించాలని గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్ సంచాలకులు వి.సముజ్వాల కోరారని ఆయన అన్నారు.

## కన్నుల పండువగా బొడ్రాయి ఉత్సవాలు

**కామేపల్లి, ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం పండితాపురంలో బొడ్రాయి ఉత్సవాలు సంబురంగా జరిగాయి. గురువారం నిర్వహించిన ఈ ఉత్సవాల్లో ఊరు ఊరంతా సంబురాలు జరుపుకుంది. అంతే కాకుండా గణపతి, సరస్వతి,హనుమత్ లక్ష్మణ, సీత సమేత రామచంద్ర స్వామి,ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జీవ ధ్వజ, శిఖరనాభిశిలా (బొడ్రాయి), ముత్యాలమ్మ,విగ్రహాల స్థిర యాత్రతో పాటు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఊరు, వాడ అంతా సందడి నెలకొంది. తోబుట్టువులు చల్లగా ఉండాలని, ఇంటి ఆడబిడ్డలు జలాదివాసం ఎత్తుకున్నారు. ఆడపడుచుల ఆనందోత్సవాల మధ్య కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి.




వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా :
కొణిజర్ల, ఇల్లందు టౌన్
కూసుమంచి, ఏన్కూర్
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364